RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 135 , ఎడిటర్ : జె. భాస్కర్, శుక్రవారం 12-06-2026 పేజీలు : 12 వెల : 2/-



## పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యాను : బండి



2లో

- ప్రకృతి వ్యవసాయంపై రైతు సమ్మేళనంలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్
- అన్నదాతలను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ
- పాలు తాగి మూడు రోజులు ఆసుపత్రి పాలయ్యానని ఆవేదన

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

- తొలి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మిస్తున్నట్టు పొంగులేటి వెల్లడి
- దీని ద్వారా శిథిలావస్థలో ఉన్న భవనాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వెల్లడి
- భవనాల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

2లో






- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం
- పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు హాజరు

## ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నా

# అభివృద్ధి పథంలో భారత్

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నప్పటికీ, భారత్ అభివృద్ధి పథంలో బలంగా ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడానికి కేంద్రం, రాష్ట్రాలు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు యువత, మహిళల సాధికారత ఎంతో కీలకమన్న మోదీ, దేశ ప్రగతి ప్రస్థానంలో వారి భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని రాష్ట్రాలకు దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశం దిల్లీలో జరిగింది. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశానికి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు హాజరయ్యారు. నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, ఇతర సభ్యులు కూడా పాల్గొన్నారు. వికసిత్ భారత్ 2047 విజన్‌లో భాగంగా ప్రతి పౌరుడికి ప్రయోజనం చేకూరేలా సమగ్ర మానవాభివృద్ధిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు.

2

## ఇప్పటికే చాలా ఆలస్యమైంది

- మూల్యం చెల్లించుకోక తప్పదు'
- ఇరాన్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్
- ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్ చాలా ఎక్కువ సమయం తీసుకుంటోందన్న డొనాల్డ్ ట్రంప్
- భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే అని వ్యాఖ్యలు



2లో

## నౌకలపై దాడులు ఆపండి: గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలపై భారత్ తీవ్ర ఆగ్రహం



2లో

## అత్యధిక వేడి ముప్పున్న ప్రపంచ టాప్-30 నగరాల్లో హైదరాబాద్!



2లో

- ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి
- వేగంగా పెరిగిన నగరీకరణ, పచ్చదనం తగ్గడమే ప్రధాన కారణాలు
- ఈ వేసవిలో రికార్డు స్థాయిలో 47 రోజులు 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- భారత్ నుంచి 14 నగరాలకు అధిక ఉష్ణ ముప్పు ఉందన్న నివేదిక

## నిరుద్యోగం, పేపర్ లీక్‌లపై కాంగ్రెస్ పోరుబాట.. నెలాఖరు నుంచి దేశవ్యాప్త ఆందోళనలు



2లో

- ఈ నెలాఖరు నుంచి కాంగ్రెస్ ఆందోళనలు
- నిరుద్యోగం, పేపర్ లీక్‌లే ప్రధాన అస్త్రం
- ధరల పెరుగుదల పట్ల కేంద్రంపై విమర్శలు
- ఉద్యమం 2-3 నెలలు కొనసాగే అవకాశం
- మీనాక్షి అంశంపైనా పోరాటానికి నిర్ణయం

## కనుమరుగవుతున్న కాడెద్దుల బండి



**సమస్య ప్రక్షాళన– తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ :** ఆధునిక వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్ల రాకతో తెలుగు రాష్ట్రాల్లో కాడెద్దుల బండి (Bullock Cart) క్రమంగా కనుమరుగవుతోంది. ఒకప్పుడు గ్రామీణ జీవితంలో, రవాణాలో ప్రధాన పాత్ర పోషించిన ఈ బండ్లు.. ఇప్పుడు కేవలం పల్లెటూళ్లలో, గిరిజన తండాలలో మాత్రమే అరుదుగా కనిపిస్తున్నాయి.(అంతరించిపోతున్న కాడెద్దుల బండి ఆధునిక వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్ల రాకతో తెలుగు రాష్ట్రాల్లో కాడెద్దుల బండి (Bullock Cart) క్రమంగా

మిగతా 2లో

## ఏపీ రాజ్యసభ ఎన్నికలు ఏకగ్రీవం.. కూటమి ఖాతాలోకి మరో నలుగురు ఎంపీలు



2లో

- ప్రత్యర్థి పార్టీల నుంచి రాని నామినేషన్లు
- టీడీపీ తరపున బీజయ్, భాష్యం రామకృష్ణ, సానా సతీశ్ గెలుపు
- జనసేన నుంచి లింగమనేని రమేశ్ జయకేతనం

## తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ రగడ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఫైర్!



2లో

- రాజకీయ లబ్ధి కోసం SIR అంశాన్ని ఇతర పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయన్న రాంచందర్ రావు
- ఓటర్లు తమ నియోజకవర్గాల్లోనే ఓటు వేసేలా చూడటమే దీని లక్ష్యమని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని వ్యాఖ్యలు

# ఇప్పటికే చాలా ఆలస్యమైంది

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగిన వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్ చాలా ఎక్కువ సమయం తీసుకుంటోందని అన్నారు. ఇప్పుడు అందుకు ఇరాన్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో ఈ కామెంట్స్ చేశారు. ఇక్కడ మూల్యం చెల్లించుకోవడం అంటే ఏంటో, ఏ విధంగా చర్యలు తీసుకుంటారో స్పష్టమైన అర్థం వచ్చేలా ట్రంప్ వెల్లడించలేదు. బుధవారం తెల్లవారుజామున ఇరు దేశాలు పరస్పరం భీకర దాడులు చేసుకున్న నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. 'ఇరాన్‌కు ఎంతో మేలు చేకూర్చే ఒప్పందం కుదుర్చుకునేందుకు వారు చాలా ఎక్కువ సమయం తీసుకున్నారు. ఇప్పుడు ఆ ఆలస్యానికి మూల్యం చెల్లించుకోక తప్పదు.' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. పశ్చిమాసియాలో రెండు దేశాలు తాత్కాలిక శాంతి ఒప్పందానికి చేరువైన సమయంలో ట్రంప్ చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. వాస్తవానికి గత వారంలో అమెరికా- ఇరాన్ డీల్‌కు అతి చేరువయ్యాయని, కానీ ట్రంప్ సంతకం ఒక్కటే పెండింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈలోపే మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. తొలుత ఇజ్రాయెల్.. లెబనాన్‌పై విరుచుకు పడగా, తర్వాత ఇరాన్ ప్రతిదాడులు చేసింది. ఈ విషయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును కూడా ట్రంప్ హెచ్చరించారు. దాడులు చేయొద్దని కోరారు. కానీ ఈ వారం అమెరికానే దాడులు చేస్తోంది. హార్ముజ్ జలసంధి సమీపంలో అమెరికాకు చెందిన అపాచీ హెలికాప్టర్ మంగళవారం తెల్లవారుజామున కూలిపోయింది. ఒమన్ తీరం వెంట గస్తీ నిర్వహిస్తుండగా ఇరాన్ తమ హెలికాప్టర్‌ను కూల్చేసినట్లు స్వయంగా ట్రంప్ ప్రకటించారు. ప్రతీకార దాడులు చేస్తామని తొలుత హెచ్చరించి బుధవారం ఉదయం భీకర దాడులు చేశారు. అమెరికా దాడులకు ఇరాన్ కూడా అంతే దీటుగా స్పందిస్తోంది. సమీప గల్ఫ్ దేశాల్లోని అగ్రరాజ్య సైనిక స్థావరాలు లక్ష్యంగా దాడులు నిర్వహిస్తోంది. పశ్చిమాసియాలో తాజా దాడుల నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మరోసారి పెరిగాయి. కిందటి రోజు బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 90 డాలర్లకు పడిపోగా ఇప్పుడు 92 డాలర్లకు చేరింది.

# ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత ఉన్నా అభివృద్ధి పథంలో భారత్

ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశలో కేంద్ర, రాష్ట్రాల సమష్టి బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు. వృద్ధి, ఎగుమతులకు కొత్త అవకాశాలను సృష్టించేందుకు వీలుగా భారత్ అనేక దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ప్రధాని గుర్తుచేశారు. ఈ ఒప్పందాలు దేశంలోని మీఎస్‌ఎంఈలకు మంచి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పోటీతత్వాన్ని పెంచుకుంటూ గ్లోబల్ మార్కెట్లకు సిద్ధం కావడానికి తోడ్పడతాయని వివరించారు.

మహిళలు తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికితీసి, భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని ముందుకు నడిపించేలా రాష్ట్రాలు వారి విద్య, నైపుణ్యాభివృద్ధి, భద్రత, సాధికారతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో దేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మనమంతా కలిసి పని చేస్తున్నామని, వికసిత్ భారత్ అనే ఉమ్మడి లక్ష్యాన్ని సాకారం చేయడంలో కేంద్రం, రాష్ట్రాల సమష్టి కృషి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కలిసి పనిచేయడానికి నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదని ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రధాని ప్రసంగానికి సంబంధించిన వివరాలను నీతి ఆయోగ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

వికసిత్ భారత్ దార్శనికత దిశగా రాష్ట్రాలు తమ ఆలోచనలను పంచుకోవడానికి, కలిసి పనిచేయడానికి వీలుగా, సహకారానికి ఒక వేదికగా నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషించగలదు. రాష్ట్రాల మధ్య పరస్పర చర్యలకు సహకారం, చర్చలు, పంచుకోవడం మార్గదర్శకంగా ఉండాలి. సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో, భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి మేమంతా కలిసి పనిచేస్తున్నాము.

దేశంలో యువత ఒక చారిత్రక అవకాశం అన్న మోదీ, వారిని ఎంతమాత్రం కోల్పోకూడదని అన్నారు. నాణ్యమైన విద్య, డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా భారతీయ యువతకు సరైన వాతావరణాన్ని సృష్టించడం మన ప్రాధాన్యంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ వైపు ప్రయాణంలో సాధికారత సాధించిన యువతే ప్రధాన చోదక శక్తిగా ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మహిళా నేతృత్వంలోని అభివృద్ధే వికసిత్ భారత్ దార్శనికతకు మూలస్తంభం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వ్యవసాయం, స్టార్టప్‌లు, సైన్స్, ఇన్నోవేషన్ సహా అన్ని రంగాల్లో నారీ శక్తి తన వంతు కృషి చేస్తోందని ఆయన గుర్తు చేశారు.

# పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యాను : బండి

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతు సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ హాజరయ్యారు.

**ప్రధాని నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి :** రైతు సమ్మేళనంలో బండి సంజయ్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో పాలు తాగి మూడు రోజులు ఆసుపత్రి పాలయ్యానని తెలిపారు. 20 సంవత్సరాల్లో ఎప్పుడూ తనకు జ్వరం రాలేదని, షుగర్, బీపీ లేదని గుర్తు చేసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే తనకు స్ఫూర్తి ని తెలియజేశారు.

**రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలి :** ప్రస్తుతం భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయిందని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. రోగానికి కారకులం మనమేనని, నివారించగలిగేది మనమేనని అన్నారు. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2,400 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు.

ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు, మూడు సంవత్సరాలు లాభాలు రాకపోయినా, ఆ తరువాత రైతన్నలు కోటీశ్వరులవుతారని స్పష్టం చేశారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, అన్నదాతలు ఇది గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. "ప్రకృతి వ్యవసాయానికి కేంద్రం రూ.4 వేల ప్రోత్సాహకం ఇస్తుంది. ప్రకృతి వ్యవసాయం చేసి సెల్ఫీ పంపిన రైతులను సన్మానిస్తా. జాతీయ కృషి యోజనకు కేంద్రం రూ.2400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయానికి ఎకరానికి రూ.4 వేల ప్రోత్సాహం ఇస్తోంది. కోటి మంది లక్ష్యంగా 30 వేల క్లస్టర్లు 30 లక్షల మంది రైతులకు శిక్షణ"

**యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరం :** ముందుగా సేంద్రీయ సాగు చేసే రైతులు కోటీశ్వరులు కావొచ్చని, బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరమని అన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25,000 మంది అన్నదాతలను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**అందుకే మేక్ ఇన్ ఇండియా :** ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తామని రైతులకు బండి భరోసా ఇచ్చారు. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి బంగారం, ఆయిల్, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నామని అన్నారు. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని వెల్లడించారు.

"హైదరాబాద్‌లో మామిడి పళ్లు తిని ఇద్దరు చనిపోయాను. ప్రస్తుతం మామిడి పళ్లు తినే పరిస్థితి లేదు. మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి ఏర్పడింది. హైదరాబాద్‌లో పాలు తాగితే 3 రోజులు ఆస్పత్రి పాలయ్యాను. 20 ఏళ్లుగా నాకు ఎలాంటి జ్వరం, దగ్గు, బీపీ లేదు. రోగానికి కారకులం మనమే. నివారణ చేసేది కూడా మనమే" - బండి సంజయ్ కుమార్, కేంద్ర హోం సహాయ మంత్రి

# తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్: కేటీఆర్

నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో కురిసిన తొలి పెద్ద వానకే నగరం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. 'తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నగర ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో నరకం చూస్తున్నా కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాకాలం కంటే ముందే ఎస్ఎన్‌డీపీ, ఎస్ఆర్‌డీపీ పథకాల ద్వారా నాలాల పూడికతీత, వ్యర్థాల తొలగింపు పనులను పక్కాగా సమీక్షించేవాళ్లమని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పద్ధతులను పూర్తిగా గాలికొదిలేయడం వల్లే చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమయ్యాయని ఆరోపించారు.

తెలంగాణ ఆర్థిక ఇంజన్ అయిన హైదరాబాద్ ప్రగతిని రేవంత్ సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, పరిపాలనను వదిలేసి కేవలం రాజకీయాల పైనే దృష్టి పెడుతోందని ఆరోపించారు. వర్షం పడగానే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, విద్యుదాఘాతాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న ఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి ముందస్తు సన్నద్ధత ఎక్కడ ఉందని నిలదీశారు.

పాలనను పక్కనబెట్టి ప్రతిపక్షాలపై కక్షసాధింపులకు ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. ఈ తొలి వాన రాజకీయం ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య లొల్లిని మరింత ముదిరేలా చేసింది.

## నిరుద్యోగం, పేపర్ లీక్‌లపై కాంగ్రెస్ పోరుబాట..

# నెలాఖరు నుంచి దేశవ్యాప్త ఆందోళనలు

నిరుద్యోగం, పేపర్ లీక్‌లు, ధరల పెరుగుదల వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ నెలాఖరు నుంచి దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్ ప్రకటించారు. ఈ కార్యక్రమాలు రెండు నుంచి మూడు నెలలపాటు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ అధ్యక్షులు, ఇన్‌ఛార్జ్‌లు, ప్రధాన కార్యదర్శులతో జరిగిన సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నిరుద్యోగం పెరగడం, వరుసగా పేపర్ లీక్‌లు జరగడం, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయని వేణుగోపాల్ చెప్పారు. ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలు పెరుగుతూనే ఉన్నాయని విమర్శించింది. మరోవైపు ఉద్యోగావకాశాలు తగ్గిపోవడంతో యువత భవిష్యత్తుపై ఆందోళన చెందుతోందని పేర్కొంది. చిన్న, మధ్య తరహా పరిశ్రమల పరిస్థితి కూడా దెబ్బతిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ అంశాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ వ్యవహారంపై న్యాయపరంగా, రాజకీయంగా పోరాడాలని పార్టీ నిర్ణయించినట్లు వేణుగోపాల్ వెల్లడించారు.

## నౌకలపై దాడులు ఆపండి:

# గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలపై భారత్ తీవ్ర ఆగ్రహం

గల్ఫ్ ఆఫ్ ఒమన్, దాని పరిసర జలాల్లో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల కారణంగా భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోవడంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా జరిపిన ఓ దాడిలో ముగ్గురు భారతీయులు మరణించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇటువంటి దాడులను వెంటనే నిలిపివేయాలని, దౌత్య మార్గాల ద్వారా శాంతిని నెలకొల్పాలని భారత విదేశాంగ శాఖ పిలుపునిచ్చింది. బుధవారం ఒమన్ తీరంలో 'ఎంటీ సెటెబెల్లో' అనే ఆయిల్ ట్యాంకర్‌పై అమెరికా బలగాలు దాడి చేశాయి. అమెరికా ఆంక్షలను ఉల్లంఘించి, ఈ నౌక ఇరాన్ నుంచి చమురు రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేష్ అనే ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. నౌకలోని మరో 21 మంది భారత సిబ్బందిని సురక్షితంగా రక్షించారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన భారత్, న్యూఢిల్లీలోని అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసి తన నిరసనను వ్యక్తం చేసింది.

గడిచిన కొద్ది రోజుల్లో భారతీయులు ఉన్న మూడు నౌకలపై దాడులు జరిగినట్లు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. జూన్ 8న 'మారివెక్స్' నౌకలో మంటలు చెలరేగగా, అందులోని 24 మంది భారత సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. గురువారం షినాస్ పోర్టు వద్ద 'ఎంటీ జల్వీర్' నౌకపై దాడి జరగ్గా, ఒమన్ అధికారులు స్పందించి 20 మంది భారత సిబ్బందిని రక్షించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. నావికుల భద్రతకు, అంతర్జాతీయ జలాల్లో నౌకల స్వేచ్ఛాయుత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ నొక్కి చెప్పింది. ప్రస్తుతం హార్మూజ్ జలసంధిలో 13 భారతీయ నౌకలు, 562 మంది భారత నావికులు ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రభావిత సిబ్బందికి అవసరమైన సహాయం అందించేందుకు ఒమన్ అధికారులతో భారత ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోంది.

# రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి

రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ రగడ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఫైర్!

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ా×=) ప్రక్రియ ఇప్పుడు రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఈ అంశంపై బీజేపీని విమర్శిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే విపక్షాలు ఈ అంశాన్ని రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. సిద్ధిపేట జిల్లా కుక్కునూరుపల్లి మండలం మత్పల్లిలో జరిగిన పార్టీ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగినప్పుడు బీజేపీ పూర్తి స్థాయిలో మద్దతు తెలిపిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మాత్రం విపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. "కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఈ ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. దీని ప్రధాన ఉద్దేశం ఒక్కటే.. ఓటర్లు తమకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గాల్లోనే ఓటు వేసేలా చూడటం, పారదర్శకతను పెంచడం" అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోందని, అందుకే ప్రజలు తమను నమ్ముతున్నారని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం.. రెండూ రైతులను, విద్యార్థులను, ఉద్యోగులను వంచించాయని ఆరోపించారు.

# ఏపీ రాజ్యసభ ఎన్నికలు ఏకగ్రీవం.. కూటమి ఖాతాలోకి మరో నలుగురు ఎంపీలు

ఆంధ్రప్రదేశ్ కోటాలో ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాల ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవం అయింది. కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నుంచి ముగ్గురు, జనసేన పార్టీ నుంచి ఒకరిని ఆయా పార్టీల అధిష్ఠానాలు బరిలోకి దించాయి. టీడీపీ అభ్యర్థులుగా చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, సానా సతీశ్ నామినేషన్లు దాఖలు చేయగా, జనసేన తరఫున లింగమనేని రమేశ్ నామినేషన్ వేశారు. ప్రత్యర్థి పార్టీల నుంచి ఎలాంటి నామినేషన్లు రాకపోగా, ఉపసంహరణ గడువు కూడా ఇవాళ్టితో ముగియడంతో ఈ నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ధృవీకరించారు.

# కనుమరుగవుతున్న కాడెద్దుల బండి

కనుమరుగవుతోంది. ఒకప్పుడు గ్రామీణ జీవితంలో, రవాణాలో ప్రధాన పాత్ర పోషించిన ఈ బండ్లు.. ఇప్పుడు కేవలం పల్లెటూళ్లలో, గిరిజన తండాలలో మాత్రమే అరుదుగా కనిపిస్తున్నాయి.



**కాడెద్దుల బండి ప్రాముఖ్యత:రవాణా:** వ్యవసాయ ఉత్పత్తులను, పశువుల మేతను, ఇసుకను ఒక చోట నుండి మరొక చోటుకు చేరవేయడానికి ఉపయోగపడేవి. **వ్యవసాయం:** విత్తనాలు వేయడం, ఎరువులు రవాణా చేయడం వంటి పనులకు ఇవి ఎంతో అనుకూలంగా ఉండేవి.సాంస్కృతిక ప్రతీక: పల్లె ప్రజల జీవన విధానంలో, జాతరలు మరియు ఉత్సవాలలో ఎడ్లబండ్ల ప్రయాణం ఒక సాంస్కృతిక వారసత్వం.

**కనుమరుగవడానికి గల కారణాలు: యంత్రీకరణ (Mechanization):** ట్రాక్టర్లు, ట్రాలీలు, హార్వెస్టర్ల వాడకం విపరీతంగా పెరిగింది. పొలం దున్నడం నుండి రవాణా వరకు అన్నింటికీ యంత్రాలనే వాడుతున్నారు. ఖర్చులు: ఎడ్లను కొనుగోలు చేయడం, వాటికి రోజూ మేత పెట్టడం, బండ్ల తయారీ, మరమ్మత్తుల ఖర్చులు రైతులపై భారంగా మారాయి.

**సమయం ఆదా :** ట్రాక్టర్ల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తి అవుతుండడంతో రైతులు ఆధునిక వైపు మొగ్గు చూపుతున్నారు.

**పరిరక్షణ చర్యలు :** ఈ సంప్రదాయ వారసత్వానికి ప్రతీకగా ఉన్న ఎడ్లబండ్లను కాపాడుకోవడానికి, కొన్ని పర్యాటక ప్రాంతాలలో వీటిని ఆకర్షణగా వాడుతున్నారు.తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పండుగలు, ఉత్సవాలలో ప్రత్యేకంగా ఎడ్లబండ్ల ప్రదర్శనలను ఏర్పాటు చేసి భావి తరాలకు వీటి ప్రాముఖ్యతను తెలియజేస్తున్నారు.ఆనాటి ప్రధాన రథం నేడు కనుమరుగు.

ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన కాడెద్దుల బండి, రైతుల ప్రధాన రథం... నేడు చేతికిలబడింది. వ్యవసాయరంగంలో చోటు చేసుకున్న మార్పులతో కాడెద్దుల బండి నామ రూపాలు లేకుండా పోతోంది.. ధాన్యరాసులను తరలించిన బండి .. నేడు శిథిలమై చెదలకు ఆహారంగా మారింది.

**ఆ నాడు..** కాడెద్దుల బండి ఉన్న రైతులను సాటి రైతులు పెద్దరైతుగా భావించేవారు.

**ఈ నాడు..** ఆ బండి స్థానంలో ట్రాక్టర్లు, ట్రాలీ ఆటోలు చేరిపోయాయి. ప్రస్తుతం కూడా ఇనుముతో చేసిన కాడెద్దుల బండి అక్కడక్కడా దర్శనమిస్తున్న, నాటి వైభవాన్ని తలపించేదిగా లేదని చెప్పవచ్చు. ఎందుకంటే నాడు పూజనీయమైన స్థానంలో కాడెద్దుల బండి ఉండేది.. నేడు ఆస్థానం లేదు. కేవలం ఉపయోగకర వస్తువుగా చూస్తున్నారు. గ్రామీణ ప్రజలు వ్యవసాయ ఉత్పత్తుల తరలింపుతో పాటు శుభాకార్యాలకు హాజరైయ్యే ప్రధాన రవాణా వాహహానంగా సహితం ఉపయోగించే వారు. ఈ నేపథ్యంలో వాటిని అలంకరించి శుభాకార్యలకు ఉపాయగించే వారు. అదేవిధంగా కొన్ని పండగలకు గ్రామాల్లో ఊరేగించి, వాటి ఓఔనాత్యాన్ని రైతులు చాటి చెప్పేవారు. అంతేకాకుండా, కొందరికి పరోక్షంగా ఉపాధిని కూడా అందించిన ఘనత కూడా ఎద్దుల బండికి ఉండేది. రైతులు పండించిన దాన్యాన్ని, మార్కెట్లకు తరలించే ప్రధాన వాహనంగా ఈ బండి ఉపయోగపడేది. దీంతో ఎద్దులు బండి వారికీ జీవనోపాదిగా విరాజిల్లినది. అంతే కాకుండా నాడు గృహ నిర్మాణా లకు సంబంధించిన రాయి, మట్టిని కూడా ఈ బండ్లసహాయంతో తరలించే వారు. ఇంతటి ఘనకీర్తి నొందిన ఎద్దుల బండ్ల మార్పులో భాగంగా రోజు రోజుకు కనుమరుగవుతోందని చెప్పవచ్చు. వ్యవసాయ రంగంలో చోటూసుకుంటున్న మార్పులకు, అనుగుణంగా ఎద్దులబండి అవసరం తగ్గుముఖం పడుతోంది. కొన్నాళ్లకు ఎద్దులబండిని ప్రదర్శన శాలలో పురావాస్తు ఆధ్వర్యంలో భావి తరాలు ఆస్వాదించే రోజులు సమీంలోనే ఉన్నాయని చెప్పక తప్పదు.



1. శిథిలావస్టలో ఉన్న ఎడ్డుల బండి  2. ధాన్యం తరలిస్తున్న ఎడ్డుల బండి  3. శుభకార్యల్లో అలంకరించిన ఎడ్డుల బండి  4. రైతు కుటుంబ ప్రయాణం



5. రాళ్లు, మట్టి తరలిస్తున్న ఎడ్డుల బండి  6. ట్రాక్టర్ మరియు ఎడ్డుల బండి పోలిక  7. సందుగల్లో ఎడ్డుల బండి ఊరేగింపు  8. మ్యూజియంలో ఎడ్డుల బండి





రచయిత : షేక్ మన్సూర్
కే న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా
ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్
ఎడిటర్ తెలంగాణ

# మల్కాపూర్‌లో పారిశుద్ధ్యంపై సర్పంచ్ మామిడిపల్లి అనిల్ కుమార్ ప్రత్యేక ఫోకస్

**-డెంగ్యూ, మలేరియాపై ముందస్తు యుద్ధం ప్రారంభం..!**

సమస్త ప్రక్షాళనం– కొండాపూర్
మల్కాపూర్ గ్రామంలో ప్రజల ఆరోగ్య రక్షణను లక్ష్యంగా చేసుకొని సర్పంచ్ మామిడిపల్లి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పర్యటనలు నిర్వహిస్తూ ఎక్కడ లీకేజీలు, ఓపెన్ డ్రైనేజీలు, నీటి నిల్వలు ఉన్నాయో గుర్తించి వెంటనే చర్యలు చేపడుతున్నారు.

లీకేజీ బోర్ల తొలగింపు
పాడైన డ్రైనేజీలకు కొత్త నిర్మాణాలు
నిల్వ నీటి పూర్తిస్థాయి తొలగింపు
దోమలు గుడ్లు పెట్టకుండా ప్రత్యేక శుభ్రత చర్యలు

ఇలా గ్రామంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మామిడిపల్లి అనిల్ కుమార్ మాట్లాడుతూ



ప్రజల ఆరోగ్య రక్షణే మా ప్రధాన లక్ష్యం. గ్రామంలో ఎక్కడైనా పారిశుద్ధ్య సమస్యలు, నీటి నిల్వలు కనిపిస్తే వెంటనే గ్రామ పంచాయతీకి సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రతకు సహకరించాలి" అని తెలిపారు.గ్రామ ప్రజల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టిన సర్పంచ్ చర్యలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.
పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యవంతమైన ప్రజలు" లక్ష్యంగా మల్కాపూర్ ముందుకూ!
ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో "మానవ సంక్షేమం కోసం సాంకేతికత వినియోగం" పై అంతర్జాతీయ సదస్సు

**వినియోగం" పై అంతర్జాతీయ సదస్సు**
**మెయిన్ బుల్లెట్ పాయింట్స్ :**
**యువత కు ప్రోత్సహం**
**స్కూల్ విద్యార్థులకు అవగాహనా కల్పించటం**
**స్పేస్ టెక్నాలజీ ప్రాముఖ్యతను తెలపటం**
**నిత్యజీవితంలో టెక్నాలజీ పాత్ర**
**విద్య ఆరోగ్య రంగంలో యాంటెన్నా వైర్‌లెస్ టెక్నాలజీ ప్రాముఖ్యత**

సమస్త ప్రక్షాళనం/నర్సాపూర్ మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ)లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి 5వ ఐఈఈఈ వైర్లెస్, యాంటెన్నా అండ్ మైక్రోవేవ్ సింపోజియం (వామ్స్ –2026) రెండవ రోజు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భారతదేశంతో పాటు విదేశాల నుండి వచ్చిన పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అమెరికా దేశానికి చెందిన ప్రొఫెసర్ .ఫిల్ వెనిజియా, డా. సుధాకర్ కె. రావు, డా.సతీష్ శర్మ డా. జావాద్ సిద్ధికి , కెనడా, ప్రొ. దేసోమందేసిమ్ , తైవాన్ డా. సి.జె. రెడ్డి, ప్రొఫెసర్ ఫ్రాన్సెస్కో పి. ఆండ్రియుల్లీ, ప్రొఫెసర్ జవాద్ సిద్ధిఖీ, కెనడా, ప్రొఫెసర్ డిబాతోష్ గుహా, కోల్‌కత్తా పాల్గొన్నారు . వారు మాట్లాడుతూ " ఐఈఈఈ మానవ సంక్షేమం కోసం సాంకేతికత వినియోగం"పై ప్రత్యేక ఆసక్తి కలిగించే యూవ విద్యార్థుల కార్యక్రమాన్ని నిర్వహించారు. తద్వారా విద్యార్థులకు "విద్యార్థులలో సమానత్వాన్ని ప్రోత్సహించే అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు విశాఖపట్నంలోని డా. వేదుల సమీర్ చక్రవర్తి, బీవీఆర్ఐటీ నర్సాపూర్కు చెందిన డా. జయశ్రీ దాస్ మరియు డా. సతీష్ రామా చౌదరి నాయకత్వం వహించారు. పాఠశాల విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, ఇంజినీరింగ్, ఆవిష్కరణలు మరియు సామాజిక బాధ్యతలపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలను రూపొందించారు.ఈ కార్యక్రమం ద్వారా అంతరిక్ష సాంకేతికత, ఉపగ్రహాల వినియోగం, , సైనిక మరియు రక్షణ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, విద్యా, ఆరోగ్య రంగంలో ఆధునిక సాంకేతికతల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు..ఈ రోజు మరో ప్రధాన ఆకర్షణగా ధ్రువ స్పేస్ సహకారంతో నిర్వహించిన క్యూబ్సాట్ లైవ్ ట్రాకింగ్ డెమోన్స్ట్రేషన్ నిలిచింది. ఉపగ్రహాలను ప్రత్యక్షంగా ట్రాక్ చేసే విధానాన్ని వీక్షించిన విద్యార్థులు శాటిలైట్ కమ్యూనికేషన్, అంతరిక్ష సాంకేతికతల మౌలిక అంశాలను తెలుసుకొని విశేష ఆసక్తి ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో సమావేశాలు, స్టూడెంట్ డిజైన్ కాంటెస్ట్ కార్యక్రమాలు, పీహెచ్డీ మరియు ఎం.టెక్ విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాలు ఇంజనీరింగ్‌లో మహిళలు మరియు యువ నిపుణులు ఆధ్వర్యంలో నెట్వర్కింగ్ సమావేశాలు నిర్వహించబడ్డాయి. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పురస్కారాలు మరియు సేవా అవార్డులు అందజేశారు.
కార్యక్రమాల్లో భాగంగా ఎనిమిది ప్రత్యేక సాంకేతిక సెషన్లు మరియు నాలుగు ఆహ్వానిత ఉపన్యాసాలు నిర్వహించబడ్డాయి. దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ నిపుణులు ఇంటెలిజెంట్ రిఫ్లెక్టింగ్ సర్ఫేసెస్ ఎనర్జీ హార్వెస్టింగ్, బయోమెడికల్ సెన్సింగ్ అండ్ ఇమేజింగ్, అధునాతన యాంటెన్నా వ్యవస్థలు, ఏరోస్పేస్ సాంకేతికతలు వంటి అత్యాధునిక పరిశోధన అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.
ప్రిన్సిపాల్ డా. సంజయ్ దుబే మాట్లాడుతూ, వామ్స్ –2026 ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులు అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన పరిశోధకులు, పరిశ్రమ నిపుణులతో ప్రత్యక్షంగా మాట్లాడి విద్య, ఇంటర్న్‌షిప్స్ ,ఉద్యోగ అవకాశాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.వామ్స్ –2026 జనరల్ చైర్ డా. బి.ఆర్. సంజీవ రెడ్డి మాట్లాడుతూ, ఈ సింపోజియంలో ప్రపంచవ్యాప్తంగా 18 దేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ విద్యాసంస్థల పరిశోధకులు పాల్గొంటున్నారని, పేర్కొన్నారు..
కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, అన్ని విభాగాల అధిపతులు, విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇందులో పాల్గొన్నారు. అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ శ్రీ బి. బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ సురేష్ కూడా పాల్గొన్నారు.










# భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక

**--జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తలారి సందీప్ ,ప్రశాంత్ ఎన్నిక**

**--రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల పట్ల కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి**

**--అవసరమైతే సచివాలయాన్ని ముట్టడిస్తాం**







సమస్త ప్రక్షాళనం– సంగారెడ్డి ప్రతినిధి భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఐబీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి హాజరయ్యారు.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయాలి.ప్రభుత్వ సంక్షేమ మరియు గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలి. కార్పొరేట్ పాఠశాలలో అవలంబిస్తున్న 12 గంటల విద్యాబోధన వల్ల విద్యార్థులు మానసికంగా కృంగిపోతున్నారని దీనిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థల హాస్టల్లో ఫుడ్ ఇన్స్పెక్షన్ నిర్వహించాలి.శిథిలావస్థలో ఉన్న, అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ విద్యా సంస్థలకు సొంత భవనాలు నిర్మించాలి.ఉన్నత డిగ్రీ కోర్సులకు ఫీజులు నిర్ణయించినట్టుగానే పాఠశాల మరియు ఇంటర్మీడియట్ చదువులకు ప్రభుత్వమే ఫీజులను నిర్ణయించాలి.ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థినీలకు రక్షణ కల్పించాలి.పెండింగ్ లో ఉన్న హాస్టల్ మిస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి.జిల్లాకు యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి.హాస్టల్లో మెనూ అమలు చేయని వార్డెన్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అదే భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ విద్యా సంస్థలకు సొంత భవనాలు నిర్మించాలి.జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, టీచర్, లెక్చరర్, వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలి.ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్స్ కి కనీస వేతనాలు చెల్లించాలి.కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అక్రమ ఫీజుల వసూలను నియంత్రణ చేయాలి.జిల్లాలో పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల స్కాలర్షిప్లను విడుదల చేయాలనిడిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి సమక్షంలో సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తలారి సందీప్, ప్రశాంత్ లను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఉపాధ్యక్షులుగా ప్రశాంత్ , రవి తేజ కార్యదర్శిగా నవీన్ , దుర్గ ప్రసాద్, గర్ల్స్ కన్వీనర్ నందిని, కో కన్వీన తులసి లను ఎన్నుకోవడం జరిగింది. నూతన సంగారెడ్డి జిల్లా కమిటీని 17 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. అని అన్నారు. ఈ జిల్లా మహాసభలలో తీసుకున్న తీర్మానాలకు అనుగుణంగా వాటి పరిష్కారానికి భవిష్యత్తులో చలో సెక్రెటరీ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్



సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్ నారాయణఖేడ్ నియోజకవర్గంపెద్ద శంకరంపేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన చెక్కులను నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా గొట్టిముక్కల గ్రామానికి చెందిన కలాలి కృష్ణవేణి గారికి రూ.40,000, తలారి ప్రవీణ్ కుమార్ గారికి రూ.26,000 సీఎంఆర్ఎఫ్ సహాయాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా నగేష్ శెట్కార్ మాట్లాడుతూ, ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద శంకరం పేట్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జంగిర్, సంజీవ్ పటేల్, శంకరప్పా, నిరంజప్ప, విజయ్,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్జీకే చిరు వ్యాపారులకు అండగా ఉంటాం: కొలాన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, జూన్ 11 (సమస్త ప్రక్షాళనం ప్రతినిధి):జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) సముదాయంలో గత 18 సంవత్సరాలుగా జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపులను తొలగించవద్దని కోరుతూ ఆర్జీకే నాయకులు, వ్యాపారులు గురువారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలాన్ హన్మంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ, ఆర్జీకే సముదాయంలో సుమారు 1,779 కుటుంబాలు,దాదాపు 7 వేల మంది జనాభా నివసిస్తున్నప్పటికీ స్థానికంగా షాపింగ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ప్రజలు నిత్యావసర వస్తువుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పేద లబ్ధిదారుల కుటుంబాలు చిన్నచిన్న (డబ్బులు) షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాయని తెలిపారు.

అయితే ఇటీవల జీసీఎంసీ అధికారులు షాపులను తొలగించాలని హెచ్చరించడం వల్ల వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా షాపులను తొలగించవద్దని, తమ జీవనాధారాన్ని కాపాడాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన కొలాన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారుల షాపులను తొలగించడం సరికాదన్నారు. గతంలో హౌసింగ్ బోర్డు, జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించి షాపులను తొలగించకుండా ప్రహరీ గోడ నిర్మించేలా చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఆర్జీకేలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు కబ్జాదారులు కాదని, స్థానిక లబ్ధిదారులేనని పేర్కొన్నారు. అసలైన భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని, నిరుపేద చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులకు సూచించారు. ఒకవేళ షాపుల తొలగింపునకు ప్రయత్నిస్తే సహించేది లేదని, చిరు వ్యాపారుల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గణేష్, ఆర్జీకే నాయకులు లక్ష్మణ్ రావ్, యువరాజ్, శ్రీనివాస్ రెడ్డి, చిరు వ్యాపారులు వెంకటేష్, నాగభూషణం, మహేష్, శ్రీనివాస్,కోటేశ్వరరావు, జయమ్మ,శ్రీశైలం,చంద్రశేఖర్, పీవీఆర్, సత్యనారాయణ, అప్పారావు,మొయిన్, తదితరులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో దొంగతనం, మోసానికి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్ రూ. 70,000 నగదు, బంగారు పుస్తెలు, కారు స్వాధీనం.

సమస్త ప్రక్షాళనం- హైదరాబాద్ ఇన్‌స్టాగ్రామ్/డేటింగ్ యాప్ ద్వారా మహిళలకు వల వేసి, ఉద్యోగాల ఆశ చూపి మోసాలకు మరియు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర కేటుగాళ్లను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుండి దొంగిలించబడిన బంగారు మంగళసూత్రం (పుస్తెలు, గుండ్లు), నగదు మరియు నేరానికి ఉపయోగించిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు:

1. 1: కుడుముల పాండురంగారావు అలియాస్ సన్నీ నాయుడు (32 సంవత్సరాలు), తండ్రి: శివయ్య, వ్యాపారం, నివాసం: సీతమ్మధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ (స్వస్థలం: రాములవారి గుడి వెనుక, అనకాపల్లి).
2. ూ2: పెరియస్వామి అలియాస్ కుమార్ (డ్రైవర్), తండ్రి: విశ్వనాథన్, నివాసం: కృష్ణాపురం, వాణియంబాడి, వేలూరు జిల్లా, తమిళనాడు.

కేసు వివరాలు: ఈ నెల 2వ తేదీన (02.06.2026) మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని కట్టేదాన్, పద్మశాలీపురానికి చెందిన శ్రీమతి జెట్ల శ్రీవాణి అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్ / ఈజ్ (జుభివ) యాప్ ద్వారా 'పాండురంగారావు' (ూ1) అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. తాను ఒక ప్రముఖ ఫిల్మ్ ప్రొడ్యూసర్ కొడుకునని, ఫైనాన్స్ వ్యాపారాలకు మేనేజింగ్ డైరెక్టర్ (వీణ) అని పరిచయం చేసుకున్న నిందితుడు, ఆమెకు తమ కంపెనీలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు.

ఈ క్రమంలో జూన్ 1న తనకు అత్యవసరంగా డబ్బు కావాలని అడగడంతో బాధితురాలు రూ. 7,500/- పంపింది. మరుసటి రోజు (జూన్ 2) నిందితుడు ఆమెను కలవడానికి కట్టేదాన్ లోని ఆమె ఇంటికి వచ్చాడు. ఇంట్లో కూర్చుని ఉద్యోగ విషయాల గురించి కాసేపు మాట్లాడిన అనంతరం, బాధితురాలు అతనికి తాగడానికి నీళ్లు ఇచ్చింది. ఆమె నీళ్లు తేవడానికి వెళ్లిన సమయంలో... అద్దం ముందు ఉంచిన బాధితురాలి బంగారు మంగళసూత్రాన్ని నిందితుడు గుట్టుచప్పుడు కాకుండా దొంగిలించి, అక్కడి నుండి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నంబర్: క్రైమ్ నం. 318(4), 303(2) బీఎన్ఎస్ సెక్షన్ల 318(4) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అరెస్ట్ మరియు రికవరీ వివరాలు: ఈ రోజు (11-06-2026) అందిన నమ్మకమైన సమాచారం మరియు లభించిన సాంకేతిక ఆధారాల (వవిఫ్రజఅఝిత్రీ జుజుణువఅవిజ) సహాయంతో మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు నిందితులు ూ1 మరియు ూ2లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి క్రింది ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు:

- బంగారు ఆభరణాలు: 2 బంగారు పుస్తెలు, 2 బంగారు గుండ్లు (మంగళసూత్రం).
- నగదు: రూ. 70,000/- నెట్ క్యాష్.
- కారు: టయోటా ఎటియోస్ కారు (రిజిస్ట్రేషన్ నం: ఖూ 52 బీ 9241).
- ఇతర వస్తువులు: మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ గోల్డ్ లోన్ రశీదు, 2 వివో (ఎూఎూ) మొబైల్ ఫోన్లు, 1 వన్‌ప్లస్ (ూఅవుశ్రీబం) మొబైల్ ఫోన్, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఏటీఎం కార్డ్, ఇండియన్ బ్యాంక్ రూపే డెబిట్ కార్డ్.






పౌరులకు రాజేంద్రనగర్ జోన్ డిసిపి గారి ముఖ్య సూచనలు (బిఅవ్రీశఅి'ూఅజుజుుంశీఱి):

1. సోషల్ మీడియాలో పరిచయమయ్యే అపరిచిత వ్యక్తులు మరియు థర్డ్ పార్టీ యాప్స్ (డేటింగ్ యాప్స్) ద్వారా పరిచయమయ్యే వారిని గ్రూపులలో స్నేహితులుగా భావించి నమ్మవద్దు.
2. ఆన్‌లైన్‌లో పరిచయమైన అపరిచితులతో మీ వ్యక్తిగత వివరాలు, ప్రొఫైల్ ఫోటోలు, ఆధార్/ఐడీ ప్రూఫ్‌లను ఎట్టిపరిస్థితుల్లోనూ షేర్ చేయవద్దు.
3. ఆన్‌లైన్ పరిచయాలను నమ్మి ఎలాంటి ఆర్థిక లావాదేవీలు (డబ్బులు పంపడం) చేయవద్దు.
4. ఉద్యోగాల కోసం ప్రయత్నించేటప్పుడు వ్యక్తిగత మెసేజింగ్ యాప్స్ ద్వారా కాకుండా, సదరు కంపెనీల అధికారిక ఈమెయిల్స్ మరియు వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే సంప్రదించండి.
5. ఆన్‌లైన్ అపరిచితులకు మీ నివాస వివరాలు, ఇళ్ల అడ్రస్‌లను చెప్పవద్దు మరియు వారిని ఇంటికి రానివ్వద్దు.
6. ఆన్‌లైన్ లో వచ్చే నకిలీ ఉద్యోగ ఆఫర్లు, ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి మోసపోవద్దు.

ఈ కేసును విజయవంతంగా ఛేదించి, సాంకేతిక ఆధారాల ద్వారా అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసి, చోరీ సొత్తును రికవరీ చేసిన చంద్రాయణగుట్ట ఏసిపి శ్రీ ఎ. సుధాకర్, మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్ఓ శ్రీ సత్యనారాయణ, డిఐ మక్సూద్ అలీ మరియు క్రైమ్ విభాగానికి చెందిన సిబ్బందిని రాజేంద్రనగర్ జోన్ డిసిపి ఎస్. శ్రీనివాస్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# సర్కారీ బడులను బతికిద్దాం: తెలంగాణలో డప్పు చప్పుళ్లతో టీచర్ ఇంటింటి ప్రచారం

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, వాటిలో విద్యార్థుల నమోదును పెంచే లక్ష్యంతో తెలంగాణలో ఓ ఉపాధ్యాయుడు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మహబూబాబాద్ జిల్లా పాటిమీది గూడెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వి. గోపీనాథ్, నూతన విద్యా సంవత్సరంలో పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరుతూ డప్పు చప్పుళ్లతో గ్రామమంతా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

కొంతమంది వాలంటీర్లతో కలిసి గ్రామ వీధుల్లో పర్యటిస్తూ, ఖరీదైన ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఆయన తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం విద్యార్థుల విద్యాభ్యాసం, పోషకాహారం కోసం చేపడుతున్న నూతన చర్యలను ఆయన ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. ఈ ప్రచారానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభిస్తుండగా, పలువురు తమ పిల్లలను ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గోపీనాథ్ మాట్లాడుతూ, గ్రామానికి గుడి ఎంత ముఖ్యమో, ప్రభుత్వ బడి కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఇటువంటి కృషి చేస్తున్నారని, బడిలో పిల్లలను చేర్పించి తమ ఊరి బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఆయన చేపట్టిన ఈ చొరవ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో చేపడుతున్న విస్తృత సంస్కరణలకు అద్దం పడుతోంది. నూతనంగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు, ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్ వంటి ఆధునిక సాంకేతికతలో శిక్షణ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటు వంటి చర్యలతో అధికారులు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారు. గోపీనాథ్ వంటి ఉపాధ్యాయుల నిబద్ధత, ప్రభుత్వ ప్రయత్నాలకు తోడవ్వడం సర్కారీ బడుల పునరుజ్జీవానికి బాటలు వేస్తోంది.

## విద్యారంగ సమస్యలపై AISF ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం




సమస్త ప్రక్షాళనం :నారాయణఖేడ్ జూన్ 11:ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయ ఖాళీల భర్తీ, విద్యా హక్కు చట్టం అమలు, ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల నియంత్రణ తదితర అంశాలపై ూ×ూఖీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి అధ్యక్షతన నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.సమావేశానికి హాజరైన విద్యావేత్తలు, ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయ ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వ విద్య ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ూ×ూఖీ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేయడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు, ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు.రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా సమాన విద్యా వ్యవస్థ సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు తాగునీరు, మరుగుదొడ్లు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో ప్రధానంగా చేసిన డిమాండ్లు:
ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి.
ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
విద్యా హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలి.
ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి.
ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి.ఈ సమావేశంలో వచ్చిన సూచనలు, అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విద్యారంగ పరిరక్షణ కోసం విస్తృత ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నారాయణఖేడ్ మండలం కార్యదర్శి శ్రీరామ్ నాయక్,ూ×ూఖీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు అశోక్ రెడ్డి,ూజుూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలిగే జీవన్, బీవీఎస్ జిల్లా నాయకులు పండరి, వివిధ ప్రజాసంఘాల నాయకులు రవీందర్ నాయక్, సాయిరాం,పుప్పాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావు పేట గేటు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి






మెదక్ జిల్లా కౌడిపల్లి జూన్11 (సమస్త ప్రక్షాళనం న్యూస్):వెంకట్రావుపేట గేటు వద్ద ఘోర ప్రమాదం. సంఘటన స్థలంలోనే ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు విషయం. 765 డి రహదారి నిర్మాణ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే ప్రమాదాల కారణం 765 డీ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి. పరిస్థితి విషమంగా ఉన్న విషాదకర సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో వెంకట్రావుపేట గేటు వద్ద గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే అధికారి కారు హైదరాబాద్ నుండి మెదక్ వైపు కారు అప్పిడెంట్ చేసిన కారు నెంబర్ టీఎస్ 21బి 9112 కారు లో డ్రైవర్ అతి వేగంగా. రావడంతో వెంకట్రావు పేట గేటు చౌరస్తా నుండి హమ్మద్ నగర్ గ్రామానికి చెందిన చింతకుంట మల్లేశం(36) బైక్ పై నుండి రోడ్డు క్రాస్ చేసి వెళ్తున్న గ్రామంలో కారు బలంగా ఢీ కొట్టింది. ఆ తర్వాత కారు. బైకు రెండు ఎగిరి వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఈజీఎస్ క్షేత్ర సహాయకుడు విధుల్లో భాగంగా కూలీల హాజరును నమోదు. చేసుకొని మరో ప్రాంతానికి వెళ్తున్న క్రమంలో దప్పు కుమార్ (32) పై పడ్డాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో చింతకుంట మల్లేశం అక్కడికక్కడే మృతి చెందారు. ఫీల్డ్ అసిస్టెంట్ దప్పు కుమారును రెండు వాహనాల కింద నుండి తీసి చూడగా తలకు తీవ్ర గాయాలై రక్త స్రావంతో పరిస్థితి విషమంగా కనిపించారు.

# భారత జాతీయ జట్టులోకి వైభవ్ సూర్యవంశీ



భారత క్రికెట్ చరిత్రలో సంచలనంగా మారిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ తాజాగా జాతీయ జట్టులోకి అడుగు పెట్టాడు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ జట్లతో జరగనున్న టీ20 మ్యాచ్ లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో వైభవ్ సూర్య ఆడనున్నాడు. ఖ-19, ఖ్రూలో రికార్డులు సృష్టించిన వైభవ్ కు జాతీయ జట్టులో అవకాశం దక్కుతుందని క్రికెట్ అభిమానులతో పాటు పలువురు మాజీ క్రికెటర్లు కూడా అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ కూడా వైభవ్ కు అవకాశం కల్పించింది.

విలేకరుల కావలెను
WANTED REPORTERS
సమస్త ప్రజల కోసం ...... సమస్త ప్రజలతో...
సమస్త ప్రక్షాళనం
జాతీయ తెలుగు దినపత్రిక
https://epaper.samastaprakshalanam.in
మీ కలల జర్నలిజం కెరీర్‌కు ఇదే సరైన అదకాశం!
కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన తెలుగు దినపత్రికలో పని చేయడానికి విలేకరులు కావలెను
మీ ప్రాంతంలో మీకంటూ ఒక గుర్తింపు కావాలా?
సమాజంలో మీ మాటకు విలువ రావాలా?
ప్రజల కోసం రాయడం మీ లక్ష్యమా?
అయితే "సమస్త ప్రక్షాళనం" మీకోసం వేచి ఉంది!
PRESS
అందుబాటులో ఉన్న పదవులు & ఫీజులు

| | |
|---|---|
| మండల విలేకరులు | ₹1500/- |
| నియోజకవర్గ ఇంచార్జ్‌లు | ₹2500/- |
| జిల్లా ప్రతినిధులు | ₹4000/- |

ఇప్పుడే సంప్రదించండి: | 9959479375, 6309761306
దయచేసి టైమ్‌పాస్ కోసం కాల్ చేయవద్దు.
నిజమైన ఆసక్తి ఉన్నవారు మాత్రమే సంప్రదించండి.

# వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు... పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు.









సమస్త ప్రక్షాళనం -పటాన్ చెరువుపటాన్చెరు వ్యవసాయ మార్కెట్ యార్డును ఈరోజు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం గారు, వైస్ చైర్మన్ మదాస్ రాజశేఖర్ గారు మరియు బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. రూ.20.46 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 172 నూతన దుకాణాల సముదాయం పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పటాన్చెరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మార్కెట్ యార్డును ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటుతో పాటు ఆధునిక స్లాటర్ హౌస్, ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ ప్రాంగణంలో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టి రైతులు, వ్యాపారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ గారు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ గారు, మార్కెట్ డీఈ రవీంద్ర గారు, మార్కెట్ కార్యదర్శి సునీల్ గారు, శ్రీధర్ చారి గారు, వంగరి అశోక్ గారు, చందు గారు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సీతారామ సాగర్ పర్యావరణ అనుమతుల సాధనకు అగ్ర ప్రాధాన్యం

**--ఖమ్మం నీటిపారుదల ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఉత్తమ్ ఆదేశం**

**--పోలవరం బ్యాక్‌వాటర్ (వెనుక జలాలు) సమస్యలను పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ దృష్టికి తీసుకెళ్తాం.**

**--రెండు వారాల్లోగా ఖమ్మం నీటిపారుదల ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పర్యటన**





సమస్త ప్రక్షాళనం- ఖమ్మం

సీతారామ సాగర్ ఎత్తిపోతల పథకానికి (లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రక్రియను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చేయాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం ఆదేశించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై జలసౌధలో జరిగిన సమగ్ర సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన మంత్రి, ప్రాజెక్టుల నిర్మాణంలో ఆలస్యానికి కారణమవుతున్న అన్ని అడ్డంకులను తొలగించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వాకిటి శ్రీహరితో పాటు జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

భూసేకరణ, పునరావాసం మరియు పునర్నిర్మాణం (=&=), అటవీ అనుమతులు, పర్యావరణ అనుమతులు, కోర్టు కేసులకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతా ప్రాతిపదికన పరిష్కరించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రతిపాదనలను తక్షణమే క్రోడీకరించి, కాలపరిమితితో కూడిన చర్యల కోసం జిల్లా కలెక్టర్లకు, రెవెన్యూ డివిజనల్ అధికారులకు (=ఖూం) సమర్పించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న పర్యావరణ అనుమతులన్నింటినీ త్వరితగతిన సాధించాల్సిన అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర జల సంఘం (జఔజ) నుండి టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (ూజ) క్లియరెన్స్ (సాంకేతిక-ఆర్థిక అనుమతి) ఇప్పటికే లభించిందని అధికారులు మంత్రికి వివరించారు.

నిబంధనల పరమైన ఆలస్యాల కారణంగా రైతులు సాగునీటి ప్రయోజనాలను కోల్పోకూడదని, పెండింగ్‌లో ఉన్న పర్యావరణ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అన్ని శాఖలతో కలిసి సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కోర్టు కేసుల విషయాలను కూడా మంత్రి సమీక్షించారు. సుప్రీంకోర్టుతో పాటు ఇతర న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రయోజనాలను సుప్రీంకోర్టులో సమర్థవంతంగా వినిపించేందుకు అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ను న్యూఢిల్లీకి పంపాలని ఆయన సూచించారు.

తెలంగాణ ప్రభుత్వానికి నీటిపారుదల రంగం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, వనరులను సమీకరించి, నిర్మాణంలో ఉన్న అన్ని లాభదాయకమైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను ఎన్ఎస్పీ (నాగార్జునసాగర్ ప్రాజెక్ట్) ఎడమ కాలువ వ్యవస్థ ద్వారా పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు తరలించే పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు.

వ్యూహాత్మకంగా రూపొందించిన సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు (ూ=ూ్రా) ద్వారా, దుమ్ముగూడెం ఆనకట్ట నుండి గోదావరి జలాలను ఎత్తిపోసి, ఎన్ఎస్పీ ఎడమ కాలువ వ్యవస్థతో అనుసంధానం చేస్తున్నారు. దీనివల్ల ప్రస్తుత ఆయకట్టుకు, ముఖ్యంగా కాలువ చివరి భూములకు (టైల్-ఎండ్) మరియు నీటి కొరత ఉన్న ప్రాంతాలకు సాగునీటి సరఫరా స్థిరపడుతుందని, మెరుగవుతుందని వివరించారు.

భూసేకరణ సమస్యలను సమీక్షిస్తూ, పరిహారం చెల్లింపులను మరియు వీలైన చోట పరస్పర చర్చల ద్వారా ఒప్పందాలను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, రెవెన్యూ మరియు జిల్లా అధికారుల మధ్య సన్నిహిత సమన్వయం ద్వారా పెండింగ్ భూసేకరణ సమస్యలను పరిష్కరించాలని చెప్పారు.

కొన్ని ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాల్లో భూసేకరణ చాలా వరకు పూర్తయిందని, అయితే కొన్ని అటవీ అనుమతులు ఇంకా ప్రక్రియలో ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. జూలై నెలాఖరు నాటికి అవసరమైన అన్ని అటవీ అనుమతులను సాధించాలని, భూమికి సంబంధించిన సమస్యలను సాకుగా చూపిస్తూ కాంట్రాక్టర్లు పనులను ఆలస్యం చేయకుండా చూడాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ భూసేకరణను కూడా వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత 9 కిలోమీటర్ల గ్రావిటీ కాలువ కోసం నాలుగు గ్రామాల్లో సుమారు 317 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. రెండు గ్రామాల్లో సర్వేలు పూర్తయ్యాయని, మిగిలిన రెండు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. భూసేకరణ అంచనా వ్యయం సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. ఈ విషయమై రెవెన్యూ శాఖతో యుద్ధప్రాతిపదికన ముందుకు సాగాలని ఉత్తమ్ అధికారులను ఆదేశించారు.

ఒక ముఖ్యమైన నిర్ణయంలో భాగంగా, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలోని బయ్యారం ఎగువ గిరిజన ప్రాంతాలకు సీతారామ లిఫ్ట్ ప్యాకేజీ-1 నుండి నీటిని ఎత్తిపోయాలనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతిపాదనకు నీటిపారుదల శాఖ మంత్రి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. నీటి లభ్యత కేంద్రం (సోర్స్ పాయింట్), కనీస లిఫ్ట్ అవసరం, స్థానిక వాగుల వినియోగం, ఆర్థిక పరమైన అంశాలు మరియు ఆయకట్టు ప్రయోజనాలను వివరిస్తూ ఒక ఆచరణాత్మకమైన, తక్కువ ఖర్చుతో కూడిన ప్రతిపాదనను సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ప్యాకేజీల వారీగా కాలపట్టికలను (టైమ్‌లైన్స్) సిద్ధం చేయాలని, ఏజెన్సీల వారీగా వారు ఇచ్చిన హామీలను సమావేశ నిర్ణయాల ప్రతిలో (మినిట్స్) నమోదు చేయాలని, పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. పనులు సరిగ్గా చేయని ఏజెన్సీల వల్ల జరిగే ఆలస్యాన్ని సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

పోలవరం ప్రాజెక్టు వెనుక జలాలు (బ్యాక్‌వాటర్) కారణంగా భద్రాచలం డివిజన్‌లో ముంపునకు గురవుతున్న సమస్యపై స్పందిస్తూ, ఈ విషయాన్ని త్వరలోనే పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (ూూ) దృష్టికి తీసుకెళ్తామని, సమస్య పరిష్కారానికి ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజాప్రతినిధులకు మంత్రి హామీ ఇచ్చారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రెండు వారాల్లోగా సమగ్ర పర్యటన చేపట్టనున్నట్లు కూడా మంత్రి ప్రకటించారు.

ఈ ప్రాంతం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఖమ్మం జిల్లాలోని అన్ని లాభదాయకమైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, అటవీ, పర్యావరణ మరియు చట్టపరమైన సమస్యలను మిషన్ మోడ్‌లో పరిష్కరించి రైతులకు సాగునీటిని వీలైనంత త్వరగా అందిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని, సకాలంలో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

## గుమ్మడిదల పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

**స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది బ్యారెక్ పరిశీలన.**

**ప్రతి రికార్డును సిసిటిఎన్ఎస్ నందు అప్‌డేట్ చేయాలి.**

**పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,**




సమస్త ప్రక్షాళనం- గుమ్మడిదల ప్రతినిధి: గుమ్మడిదల పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలన్నారు. నిర్ణీత గడువులోగా ప్రతి రికార్డ్ ను సిసిటిఎన్ఎస్ నందు అప్లోడ్ చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు

తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీ వంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానిత వ్యక్తుల వివరాలు ప్రతి సిబ్బందికి తెలుసుకొని ఉండాలని, పగలు-రాత్రి బీట్‌లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్‌లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్‌హెచ్‌ఓ కు సూచించడం జరిగింది.

సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను పూర్తి భాద్యతగా నిర్వర్తించాలని అన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ తనిఖీలో పటాన్చెర్వు డిఎస్పీ ప్రభాకర్, జిన్నారం సిఐ రమణ రెడ్డి, గుమ్మడిదల ఎస్‌హెచ్‌వో లక్ష్మీకాంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలాన్ మెసేజ్‌తో పంజాగుట్ట పోలీసు అధికారికి సైబర్ నేరగాళ్ల షాక్

సైబర్ నేరగాళ్లు సామాన్యులనే కాకుండా, పోలీసు అధికారులను సైతం లక్ష్యంగా చేసుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) సైబర్ మోసానికి గురయ్యారు. ఆర్టీఏ చలాన్ పేరుతో వచ్చిన ఒక నకిలీ లింక్‌ను క్లిక్ చేయడంతో, ఆయన బ్యాంకు ఖాతా నుంచి రూ. 49,139 మాయమయ్యాయి.

వివరాల్లోకి వెళితే, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న నరసయ్య మొబైల్ ఫోన్‌కు జూన్ 8న వరుసగా మెసేజ్‌లు వచ్చాయి. తన ప్రమేయం లేకుండానే బ్యాంకు ఖాతా నుంచి నగదు డెబిట్ అయినట్లు గమనించి ఆయన దిగ్భ్రాంతికి గురయ్యారు. అంతకుముందు ఆర్టీఏ చలాన్‌కు సంబంధించి వచ్చిన ఒక మెసేజ్‌లోని ఏపీకే ఫైల్‌ను ఆయన క్లిక్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి- ఏ రేవంత్ రెడ్డి







సమస్త ప్రక్షాళనం- న్యూఢిల్లీ తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని చెప్పారు. నీతి ఆయోగ్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రి గారిని కలిసి హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ఉ2 విస్తరణతో పాటు పలు ప్రతిపాదనలను అందించారు.

మెట్రో ఫేజ్ఉ2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు □38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు తెలిపారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు.

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి గారు కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని గుర్తుచేస్తూ, ఎన్‌హెచ్‌ఏఐకి రూ. 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.

రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం నిర్మాణం కూడా తెలంగాణ రాష్ట్రానికి అంతే కీలకమని ముఖ్యమంత్రి గారు వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు.

దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని, ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

"హైదరాబాద్ ఉ అమరావతి ఉ బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలి. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ల ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుంది.

120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుంది. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుంది" అని ప్రధానమంత్రి గారికి వివరించారు.

□ వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. "వరంగల్ విమానాశ్రయానికి అవసరమైన భూసేకరణ ఇప్పటికే పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించాం. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత ప్రయోజనం చేకూరుతుంది" అని చెప్పారు.

హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. "ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయి. ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం-2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుంది" అని ప్రధానమంత్రి గారికి వివరించారు.

# అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంబరాలు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరికీ ప్రతి నెల ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడం పట్ల ఉద్యోగ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జీతాల చెల్లింపు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూసేందుకు, ఎలాంటి జాప్యానికి తావులేకుండా ఒక సీనియర్ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం తమ జీవితాల్లో వెలుగులు నింపిందని కొనియాడుతూ గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కేంద్రంగా అన్ని ప్రభుత్వ శాఖల అవుట్‌సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ,సిద్దిపేట జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ ఒకరికొకరు స్వీట్లు పంచుకొని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అందరికీ సకాలంలో జీతాలు చెల్లించేలా చొరవ చూపడం అభినందనీయమన్నారు. ఇదే ఉత్సాహంతో ఉద్యోగుల భద్రతను కూడా పరిగణనలోకి తీసుకుని,రూ. 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే విధి నిర్వహణలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నెలలో ఒకటో తారీఖున జీతాలు ఇచ్చేందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, ఈ నిర్ణయానికి గానూ అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరూ ముఖ్యమంత్రి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ విజయవంతమైన కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పొన్నమల్ల యాదగిరి, డివిజన్ కార్యదర్శి నవీన్,సాయిబాబా, కేశవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల రాజమల్లు, రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రం, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు కపిల్ రెడ్డి, తిరుపతి, డీఈఓ ఆఫీస్ అశోక్, అరవింద్, నాగరాజ్, సంతోష్, మమత, లావణ్య, వంశీ, ఆశి రెడ్డి, అజయ్, అనిల్, గౌతమి, మౌనిక, సుమలత, పద్మతో పాటు జిల్లాలోని అన్ని శాఖల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరికీ ప్రతి నెల ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయడం పట్ల ఉద్యోగ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జీతాల చెల్లింపు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూసేందుకు, ఎలాంటి జాప్యానికి తావులేకుండా ఒక సీనియర్ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంపై ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం తమ జీవితాల్లో వెలుగులు నింపిందని కొనియాడుతూ గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కేంద్రంగా అన్ని ప్రభుత్వ శాఖల అవుట్‌సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ,సిద్దిపేట జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరూ ఒకరికొకరు స్వీట్లు పంచుకొని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అందరికీ సకాలంలో జీతాలు చెల్లించేలా చొరవ చూపడం అభినందనీయమన్నారు. ఇదే ఉత్సాహంతో ఉద్యోగుల భద్రతను కూడా పరిగణనలోకి తీసుకుని,రూ. 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే విధి నిర్వహణలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నెలలో ఒకటో తారీఖున జీతాలు ఇచ్చేందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, ఈ నిర్ణయానికి గానూ అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరూ ముఖ్యమంత్రి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ విజయవంతమైన కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పొన్నమల్ల యాదగిరి, డివిజన్ కార్యదర్శి నవీన్,సాయిబాబా, కేశవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల రాజమల్లు, రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రం, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు కపిల్ రెడ్డి, తిరుపతి, డీఈఓ ఆఫీస్ అశోక్, అరవింద్, నాగరాజ్, సంతోష్, మమత, లావణ్య, వంశీ, ఆశి రెడ్డి, అజయ్, అనిల్, గౌతమి, మౌనిక, సుమలత, పద్మతో పాటు జిల్లాలోని అన్ని శాఖల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యోగా శిక్షణా కార్యక్రమం






### కొనసాగుతున్న యోగా శిక్షణా కార్యక్రమాలు

### శిక్షణలో పాల్గొన్న 160 మందికి పైగా యోగసాధకులు

### ఈ నెల 20వరకు కొనసాగనున్న యోగాశిక్షణా తరగతులు

యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా దేవస్థానం నిర్వహిస్తున్న యోగా శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలియజేశారు. స్థానికులు మరియు భక్తుల సౌకర్యార్థం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. గణేశ్ పుడ్ కోర్ట్ లో ఈ శిక్షణను ఏర్పాటుచేశామన్నారు.

కాగా ఈ రోజు (11.06.2026) గణేశ్ పుడ్ కోర్ట్ లో జరిగిన శిక్షణా కార్యక్రమములో 160 మంది యోగసాధకులు పాల్గొని యోగా శిక్షణను పొందడం జరిగిందన్నారు. దేవస్థానం సిబ్బంది, స్థానికులు మరియు శివసేవకులు కూడా ఈ యోగా శిక్షణకు హాజరయ్యారన్నారు.

ఇంకా వారు మాట్లాడుతూ స్థానికులు, యాత్రికులు ఈ కార్యక్రమములో పాల్గొని, యోగాపట్ల అవగాహన కలగించుకోవాలని అన్నారు.

కాగా ఈ రోజు జరిగిన శిక్షణా కార్యక్రమములో ముందుగా యోగా గురువులు మాట్లాడుతూ యోగా కలిగే ప్రయోజనాలను వివరించారు. యోగసాధన వలన కలిగే ఆరోగ్య ఎన్నో ప్రయోజనాలు కూడా వివరించారు.

కార్యక్రమములో అందరిచేత సూర్యనమస్కారాలు, ప్రాణాయామం చేయించడం జరిగింది. అనంతరం పలు సూక్ష్మవ్యాయామాలు చేయించబడ్డాయి. చివరగా సాధకులచేత పలు యోగాసనాలు వేయించబడ్డాయి.

# ఒమన్ తీరంలో గల్లంతైన ముగ్గురు భారతీయులు

## మృతి- అమెరికా దాడిని తప్పుబట్టిన కేంద్రం

: ఒమన్ తీరంలో బుధవారం అమెరికా జరిపిన దాడిలో గల్లంతైన ముగ్గురు భారతీయ నావికులు మరణించారని కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ గురువారం తెలిపారు. భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబెలో అనే వాణిజ్య ట్యాంకర్‌పై అమెరికా బుధవారం దాడి చేయడం కలకలం సృష్టించింది. దాడి జరిగిన సమయంలో నౌకలో నుంచి 21 మంది సురక్షితంగా బయటపడగా, ముగ్గురు గల్లంతయ్యారు. అయితే, ఈ దాడులపై భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. వాణిజ్య నౌకలపై దాడులను ఆపాలని డిమాండ్ చేసింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు కేంద్రం అండగా ఉంటుందని కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. మృతదేహాలను స్వదేశానికి రప్పించేందుకు కేంద్రం అన్ని రకాల చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. అలాగే, ఈ ఘటనను సముద్రయాన సమాజానికి తీరని లోటుగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

నౌకలపై పదేపదే దాడులు జరగడం ఆందోళనకరం

మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో, మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఈ ఘటనను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అలాగే, ఒమన్ ప్రాంతంలో తీవ్రమవుతున్న ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేసింది. నౌకలపై పదేపదే జరుగుతున్న దాడులు తీవ్ర బాధాకరమని పేర్కొంది. "ఒమన్‌లోని షినాస్ పోర్టు సమీపంలో ఒక నౌకకు సంబంధించిన ఘటన గురించి మాకు తెలిసింది. మేము పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాం. మరిన్ని వివరాల కోసం స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం" అని ఎక్స్‌లో పేర్కొంది.



అయితే, తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ చమురు రవాణా చేసేందుకు ఇరాన్ ప్రయత్నించినందుకే ట్యాంకర్‌పై కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. దీంతో ఉద్రిక్తతలను తగ్గించాలని భారత్ పునరుద్ఘాటించింది. అమెరికా చర్యపై ఆగ్రహం వ్యక్తం జేసింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆపేయాలని, అంతర్జాతీయ జలమార్గాల్లో రవాణా స్వేచ్ఛగా జరగాలని తెలిపింది. దౌత్యపరమైన పరిష్కారం కోసం కొనసాగుతున్న చర్చలను ముగించాలని పిలుపునిచ్చింది. ఇదిలా ఉండగా, మృతులకు సంబంధించిన వివరాలను ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి మనోజ్ యాదవ్ తెలిపారు. మరణించిన ఆ ముగ్గురు నావికులు హిమాచల్ ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారని పేర్కొన్నారు. అలాగే, మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్‌గా గుర్తించారు అధికారులు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

### బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ-

### మల్లయ్య మృతి పట్ల పరామర్శించిన కేఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కాల్వ నరేష్



తమ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త కుటుంబానికి కేఎన్ఆర్ (ఖచీ=) ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ట్రస్ట్ అధ్యక్షుడు, పీఏసీఎస్ (గ్రూజూ) వైస్ చైర్మన్ కాల్వ నరేష్ భరోసా ఇచ్చారు. దుబ్బాక మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన బేడా బుడగ జంగ కుటుంబానికి చెందిన పర్వతం ప్రశాంత్ తండ్రి పర్వతం మల్లయ్య ఇటీవల ప్రమాదవశాత్తు చెరువు కుంటలో పడి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాల్వ నరేష్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం కాల్వ నరేష్ మాట్లాడుతూ..తన కోసం రాత్రింబవళ్లు కష్టపడిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటానని, వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామినై అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ట్రస్ట్ ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు సుండిపెంట గురుకుల పాఠశాలల నందు చరిత్ర త్రిక నాయకుల ప్రతిష్టించాలి .బిజెపి



శ్రీశైలం మండలం సున్నిపెంట కాలనీలో గురుకుల పాఠశాలల యందు చారిత్రిక అల్లూరి సీతారామరాజు, మహాత్మ జ్యోతిరావు పూలే, బిర్సా ముండా , వంటి నాయకుల చరిత్ర తెలిసే విధంగా విగ్రహాలని సుండిపెంట పెంటలో గల ఆయా గురుకుల పాఠశాలల యందు ప్రతిష్టించాలని, అంతేకాకుండా విద్యార్థులకు జాతీయత భావాలు పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా బీసీ స్కూలు మరియు ఎస్టీ స్కూల్ నందు సరస్వతీ దేవత విగ్రహాన్ని ప్రతిష్టించి విద్యార్థులలో ఆధ్యాత్మిక చింతన కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, యోగాసనాలు ప్రతిరోజు నేర్పించే విధంగా కృషి చేయాలని , స్వామి వివేకానంద వంటి మహోన్నత వ్యక్తుల బోధనలు విద్యార్థులు కు స్ఫూర్తి నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీశైలం మండల ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున పేర్కొన్నారు, గురుకుల పాఠశాల విద్యార్థులకు చిన్నప్పటి నుంచే యోగ, సాధన చేసే విధంగా తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసము, కలిగి భవిష్యత్తులో మంచి పౌరులుగా చదువుల్లో రాణిస్తారని శ్రీశైలం మండల ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున పేర్కొన్నారు . ప్రతిరోజు యోగా మరియు ఆసనాలు విద్యార్థులకు నేర్పించే విధంగా గురుకుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురుకుల విద్యార్థులకు చదువులో రాణించడానికి ఎంతో కృషి చేస్తున్నారని శ్రీశైలం మండల ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున కొనియాడారు,

# శ్రీశైలం దేవస్థానంలోని సాంస్కృతిక కార్యక్రమాలు

దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో



భాగంగా) ఈ రోజు (11.06.2026) శుభగాత్రి ఆర్ట్స్ అకాడమి, గుంటూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, తాండవనృత్యకరీ, శివతాండవస్తోత్రం, శివాష్టకం, నమః శివాయతే, తదితర గీతాలకు హర్షిత, సంవిద, ధాత్రీశ్రీనిధి, కార్తిక, వైష్ణవి,ఆశ్రిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# రూ.3500 బిర్యానీలో చనిపోయిన జెర్రి- కస్టమర్‌కు రూ.1.05 లక్షల పరిహారం!



: తమిళనాడు చెన్నైలో ఓ ప్రముఖ బిర్యానీ రెస్టారెంట్ నిర్లక్ష్యం వినియోగదారుల కమిషన్ ముందు బట్టబయలైంది. కుటుంబంతో ఆనందంగా జరుపుకోవాల్సిన పెళ్లి వేడుక చేదు జ్ఞాపకంగా మారడంతో బాధితుడికి వినియోగదారుల కమిషన్ న్యాయం చేసింది. బిర్యానీలో చనిపోయిన జెర్రి కనిపించడంతో తీవ్ర మానసిక వేదనకు గురైన వ్యక్తికి రూ.1.05 లక్షల పరిహారం చెల్లించాలని కమిషన్ ఆదేశించింది.

అసలేం జరిగిందంటే?

చెన్నైలోని ఎరుక్కంచేరి ప్రాంతానికి చెందిన ఎం. అహ్మద్ సిద్ధిక్ (45) ఇటీవల వివాహం చేసుకున్నారు. పెళ్లి అనంతరం సంప్రదాయ కార్యక్రమంలో భాగంగా తన భార్య బంధువుల ఇంటికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా వేడుక నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా అందరూ కలిసి భోజనం చేయాలని భావించిన సిద్ధిక్, 2025 డిసెంబర్ 30న పెరంబూర్‌లో ఉన్న ఎస్.ఎస్.హైదరాబాద్ బిర్యానీ ఔట్‌లెట్ నుంచి రూ.3,500 విలువైన బకెట్ బిర్యానీ కొనుగోలు చేశారు. పెళ్లి సందడి మధ్య చిన్నారులు, పెద్దలు అందరూ ఎంతో ఆసక్తిగా బిర్యానీ తినేందుకు సిద్ధమయ్యారు. రుచికరమైన బిర్యానీగా పేరుగాంచిన ఆ రెస్టారెంట్ నుంచి ప్రత్యేకంగా తెప్పించుకున్న ఆహారం అందరినీ ఆనందపరుస్తుందని భావించారు. అయితే భోజనం ప్రారంభమైన కొద్దిసేపటికే అనూహ్య ఘటన చోటుచేసుకుంది. కుటుంబంలోని ఓ చిన్నారి బిర్యానీలో చనిపోయిన జెర్రిని గుర్తించింది. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉన్నవారంతా షాక్‌కు గురయ్యారు. పెళ్లి వేడుకలో ఆనందంగా గడపాల్సిన సమయం తీవ్ర అసహ్యం, ఆందోళనకు దారితీసింది. చిన్నారులు భయపడగా, పెద్దలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార నాణ్యతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటనపై సిద్ధిక్ వెంటనే సంబంధిత బిర్యానీ ఔట్‌లెట్ యాజమాన్యానికి ఫిర్యాదు చేశారు. జరిగిన విషయాన్ని వివరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే రెస్టారెంట్ యాజమాన్యం నుంచి ఎలాంటి సంతృప్తికరమైన స్పందన రాలేదని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించకపోవడంతో పాటు వినియోగదారుడి ఆవేదనను పట్టించుకోలేదని ఆరోపించారు. దీంతో న్యాయం కోసం సిద్ధిక్ చెన్నై వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించారు. కుటుంబ సభ్యులందరూ తీవ్ర మానసిక వేదనకు గురయ్యారని, పెళ్లి తర్వాత జరుపుకోవాల్సిన ఆనంద వేడుక పూర్తిగా చెడిపోయిందని తెలిపారు. ఈ ఘటన కారణంగా తాను, తన కుటుంబం తీవ్ర అవమానానికి, ఆందోళనకు గురయ్యామని పేర్కొంటూ రూ.5 లక్షల పరిహారం ఇప్పించాలని కమిషన్‌ను కోరారు.

ఈ కేసును కమిషన్ అధ్యక్షుడు టి. గోపినాథ్‌తో పాటు సభ్యులు కవితా కన్నన్, టి.ఆర్. శివకుమార్ విచారించారు. ఇరు పక్షాల వాదనలు పరిశీలించిన కమిషన్, వినియోగదారుడి ఫిర్యాదుకు రెస్టారెంట్ యాజమాన్యం సరైన రీతిలో స్పందించకపోవడాన్ని తీవ్రంగా పరిగణించింది. వినియోగదారుడికి తగిన సేవలు అందించడంలో విఫలమవడం మాత్రమే కాకుండా, ఫిర్యాదును నిర్లక్ష్యం చేయడం కూడా సేవల్లో లోపమేనని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో బాధితుడు ఎదుర్కొన్న మానసిక వేదనను దృష్టిలో ఉంచుకుని, ఎస్.ఎస్. హైదరాబాద్ బిర్యానీ ఔట్‌లెట్ రూ.1 లక్షలను పరిహారంగా చెల్లించాలని కమిషన్ ఆదేశించింది. అలాగే న్యాయపోరాటానికి అయ్యిన ఖర్చుల కింద మరో రూ.5 వేల రూపాయలు చెల్లించాలని పేర్కొంది. మొత్తంగా రూ.1.05 లక్షలను బాధితుడికి చెల్లించాలని తీర్పు వెలువరించింది.

ఈ తీర్పు వినియోగదారుల హక్కులకు మరోసారి బలాన్ని చేకూర్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించే సంస్థలకు ఇది హెచ్చరికగా నిలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలను చిన్నచూపు చూడకుండా, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత వ్యాపార సంస్థలపై ఉందని తీర్పు స్పష్టం చేసింది. అలాగే ఆహార భద్రత విషయంలో రెస్టారెంట్లు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆ ఘటన మరోసారి గుర్తు చేసింది.

ఆహార పదార్థాల ప్యాకింగ్‌కు న్యూస్‌పేపర్లు వాడొద్దు-అవి ఆరోగ్యానికి హానికరం: ఫుడ్ సేఫ్టీ అథారిటీ

# గల్ఫ్ దేశాలకు భారీగా పెరుగుతున్న వలసలు- భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచే 1.9 కోట్ల మంది!



: భారత్ సహా మన పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి జనం ఎక్కువగా గల్ఫ్ దేశాలకు వలస వెళ్తుంటారు. అయితే, 2010 నుంచి చూస్తే దక్షిణాసియా దేశాలైన ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ నుంచి దాదాపు 19 మిలియన్లకుపైగా (1.90 కోట్లు) సౌదీ అరేబియా, ఖతార్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు వలస వెళ్లారని తాజా అధ్యయనం ఒకటి అంచనా వేసింది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ (ఌూజు), ఆస్ట్రియాలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అప్లైడ్ సిస్టమ్స్ అనలిసిస్ (××ఌూూూ), హాంకాంగ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు. గత దశాబ్దంలో ఈ వలసలు భారీగా పెరిగినట్లు పేర్కొన్నారు.

మెక్సికో నుంచి అమెరికా కంటే ఎక్కువే

వారి పరిశోధన ప్రకారం 2010 నుంచి ఏటా సగటున 13.5 లక్షల మంది సౌత్ ఏషియా దేశాల నుంచి గల్ఫ్ ప్రాంతాలకు వలస వెళ్లారు. 1990 నుంచి ఇప్పటివరకు మెక్సికో నుంచి అమెరికాకు వెళ్లిన మొత్తం వలసదారుల సంఖ్య (1.36 కోట్లు) కంటే కూడా ఇది ఎక్కువగా ఉంది. అధ్యయనం రిపోర్ట్ ప్రకారం 2010 తర్వాతి నుంచి ప్రతి సంవత్సరం సగటున 3 లక్షల మంది వరకు బంగ్లాదేశ్ పౌరులు ఒక్క సౌదీ అరేబియాకే వలస వెళ్లారు.

ఇక ప్రపంచవ్యాప్తంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఎక్కువ మంది వలస వెళ్లిన ప్రాంతంగా, అత్యధికంగా వలసల్ని ఆకర్షించిన ప్రాంతంగా మిడిల్ ఈస్ట్ (పశ్చిమాసియా) నిలిచిందని పరిశోధకులు పేర్కొన్నారు. ఇందులో ఎక్కువగా దక్షిణాసియా, ఫిలిప్పీన్స్ నుంచి ఉన్నారు. ఐఐఏఎస్ఏ పరిశోధకుడు (రీసెర్చ్ స్కాలర్) గై అబెల్ ఈ వలసలపై మాట్లాడుతూ 2000 సంవత్సరం తర్వాత వలసల రేటు ఒక్కసారిగా పెరిగిందని చెప్పారు. ఆకస్మిక సంక్షోభాలు, యుద్ధాలు, మహమ్మారుల కంటే దీర్ఘకాలిక జనాభా మార్పులు, ఆర్థిక అభివృద్ధి అంశాల ప్రభావం వల్లే వలసలు జరుగుతున్నాయన్నారు.

డీప్ లెర్నింగ్ సాంకేతికతతో సరికొత్తగా నివేదిక

1990 నుంచి 2023 మధ్య ప్రపంచంలోని అన్ని దేశాల మధ్య జరిగిన వలసలపై తొలిసారిగా ఒక సమగ్ర డేటాబేస్ రూపొందించినట్లు పరిశోధకులు వెల్లడించారు. గతంలో ఐక్యరాజ్యసమితి ఐదేళ్లకు ఓసారి, వరల్డ్ బ్యాంక్ పదేళ్లకు ఓసారి మాత్రమే వలస గణాంకాల్ని వెల్లడించేవి. కానీ ఈ పరిశోధకులు డీప్ లెర్నింగ్ టెక్నాలజీ ఉపయోగించి 1990 నుంచి 2023 వరకు ఏటా జరిగిన వలసల్ని ప్రతిబింబించేలా సరికొత్త వార్షిక డేటా బేస్ రూపొందించడం విశేషం.

కరోనా సమయంలో తగ్గిన వలసలు

వలసల ధోరణి ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే 2000 తర్వాత నిరంతరం పెరుగుతూ వచ్చిందని అధ్యయనం తెలిపింది. కానీ 2008-09 లో ఆర్థిక మాంద్యం, 2020-22 మధ్య కొవిడ్ -19 మహమ్మారి సమయంలో మాత్రమే ఈ వలసల్లో తాత్కాలికంగా తగ్గుదల కనిపించినట్లు పేర్కొంది. ప్రాంతాల వారీగా చూస్తే యూరప్‌లో అంతర్గతంగా వలసలు అధికంగా నమోదయ్యాయి.

భారత్‌లో ఎక్కువగా కేరళ, గోవా, తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి గల్ఫ్ దేశాలకు వలసలు ఎక్కువగా జరుగుతుంటాయి. గల్ఫ్ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు (రోడ్లు, కంపెనీలు, భవనాల నిర్మాణం) అవసరమైన లేబర్ మార్కెట్ డిమాండ్ కారణంగానే వలసలు ఏటా పెరుగుతున్నాయి. ఆరోగ్యం, తయారీ, నిర్మాణం, ఆతిథ్యం, రవాణా, సేవా రంగాల్లో ఎక్కువగా ఉద్యోగాలు లభిస్తుంటాయి. ఇంకా అక్కడ ఉద్యోగాలకు పెద్దగా నిర్దిష్ట విద్యార్హత, ప్రత్యేక కోర్సు నేర్చుకోవాల్సిన అవసరం పెద్దగా ఉండదు. అందుకే గల్ఫ్ కంపెనీలు, వీరిని పనిలో చేర్చుకునేందుకు మొగ్గుచూపుతుంటాయి. కానీ తరచుగా యుద్ధాల బెడద నడుమ బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం పశ్చిమాసియాలో గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తోంది.

## హిస్టారిక్ టేకాఫ్- మేడిన్ ఇండియా 'ఎయిర్‌బస్ సీ-295' తొలి పరీక్ష విజయవంతం



దేశ రక్షణ రంగం, స్వదేశీ తయారీ రంగం సరికొత్త చరిత్ర సృష్టించింది. రక్షణ రంగంలో పూర్తి దేశీయంగా తయారైన తొలి 'ఎయిర్‌బస్ సీ-295' సైనిక రవాణ విమానం తన తొలి పరీక్షను విజయవంతంగా పూర్తి చేసుకుంది. గుజరాత్‌లోని వడోదరలో ఈ విమానం సగర్వంగా గగనవిహారం చేసింది. ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కాకుండా దేశంలో ఒక ప్రైవేట్ సంస్థ పూర్తి స్థాయిలో సైనిక విమానాన్ని తయారు చేసి, పరీక్షించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. దేశ వైమానిక దళ సామర్థ్యాన్ని అమాంతం పెంచనున్న ఈ మెగా ప్రాజెక్ట్ విశేషాలపై ప్రత్యేక కథనం. దేశ రక్షణ రంగాన్ని స్వావలంబన దిశగా నడిపించే దిశగా ప్రముఖ అంతర్జాతీయ విమాన తయారీ సంస్థ 'ఎయిర్‌బస్'తో సెప్టెంబర్ 2021లో రక్షణశాఖ భారీ ఒప్పందం కుదుర్చుకుంది. దాదాపు 21 వేల 935 కోట్ల వ్యయంతో 56 సీ-295 రవాణా విమానాలను కొనుగోలు చేయడానికి ఈ డీల్ జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా మొదటి 16 విమానాలను స్పెయిన్ నుంచి నేరుగా భారత్‌కు అందిస్తారు. మిగిలిన 40 విమానాలను పూర్తి సాంకేతిక బదిలీతో భారత్‌లోనే తయారు చేయాల్సి ఉంది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్-ూూూ భాగస్వామ్యంతో వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్ ప్లాంట్‌లో ఈ విమానాలు రూపుదిద్దుకుంటున్నాయి. తాజాగా జరిగిన ఈ టెస్ట్ ఫ్లైట్ ఎందుకు అంత ముఖ్యం అంటే వడోదర ప్లాంట్ కేవలం విడిభాగాలను అమర్చడమే కాకుండా, విమాన ప్రయాణ పరీక్షల దశకు చేరుకుందని ఇది నిరూపించింది. అంతేకాదు, ఎయిర్‌బస్ సంస్థ ఐరోపా అవతల ఒక పూర్తి స్థాయి సైనిక విమానాన్ని నిర్మించడం కూడా ఇదే ప్రథమం. ఈ సరికొత్త సీ-295 విమానాలు దేశ వైమానిక దళంలో 6 దశాబ్దాలుగా సేవలు అందిస్తూ కాలం చెల్లిన 'అవ్రో ూ-748' విమానాల స్థానాన్ని భర్తీ చేయనున్నాయి. ఇవి వైమానిక దళానికి వ్యూహాత్మక సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. ఈ విమానం 71మంది పూర్తి స్థాయి సైనికులను లేదా 50 మంది పారాట్రూపర్లను ఒకేసారి మోసుకెళ్లగలదు. దాదాపు 9 టన్నుల బరువైన యుద్ధ సామగ్రిని, కార్గోను సులువుగా తరలిస్తుంది. ఎడారులు, తీర ప్రాంతాలు సహా అత్యంత ఎత్తైన హిమాలయాలు, మంచు ప్రాంతాల్లో ఇది గగనవిహారం చేయగలదు. చాలా చిన్న రన్‌వేల నుంచి కూడా సులభంగా టేకాఫ్, ల్యాండింగ్ అవ్వగలగడం దీని ప్రత్యేకత. విపత్తు నిర్వహణ, వైద్య సహాయం, సరిహద్దుల్లోని మారుమూల ప్రాంతాలకు వేగంగా బలగాలను తరలించడానికి ఈ విమానం ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం రక్షణ రంగానికే పరిమితం కాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థకు, పారిశ్రామిక రంగానికి పెద్ద ఊతాన్ని ఇస్తోంది. కేవలం గుజరాత్‌కు మాత్రమే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న డజన్ల కొద్దీ చిన్న, మధ్య తరహా కంపెనీలు ఈ విమానానికి అవసరమైన విడిభాగాలు, పనిముట్లు సహా పలు పరికరాలను సరఫరా చేస్తున్నాయి. సీ-295 విమాన నిర్మానానికి కావాల్సిన వేలాది భాగాలను స్వదేశీ పరిశ్రమల నుంచే సేకరిస్తున్నారు. దీని ద్వారా దేశంలో ఒక శక్తివంతమైన ఏరోస్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ నెట్‌వర్క్ తయారవుతోంది. ఈ మెగా ప్రాజెక్ట్ వల్ల ఏరోస్పేస్ రంగంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. స్పెయిన్ నుంచి వచ్చిన మొదటి సీ-295 విమానం సెప్టెంబర్ 2023లో వాయుసేనలో చేరి విజయవంతంగా సేవలందిస్తోంది. ఇప్పుడు దేశీయంగా తయారైన మొదటి విమానం విజయవంతంగా గగనవిహారం చేసింది.

## తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ముఖ్యమైన అప్‌డేట్. తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (ు+దీ×జు) ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల (×ూూజు) 2026 ఫలితాలను విడుదల చేసింది. మే 13 నుంచి మే 21 వరకు జరిగిన ఈ పరీక్షలకు హాజరైన ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులు తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు.

ప్రధాన పరీక్షల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం బోర్డు ఈ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించింది. జనరల్, ఒకేషనల్ విభాగాలకు చెందిన మొదటి, రెండో సంవత్సరం ఫలితాలను ఒకేసారి అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్‌ను ఉపయోగించి మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఫలితాలు చెక్ చేసుకునే విధానం:

ఆ తర్వాత ఫస్ట్ ఇయర్ లేదా సెకండ్ ఇయర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.

జనరల్ లేదా ఒకేషనల్ స్ట్రీమ్‌ను ఎంపిక చేసుకుని, మీ హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేయాలి.

# సుప్రీంకోర్టుకు మీనాక్షి నటరాజన్- పిటిషన్‌పై శుక్రవారం విచారణ

### కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ- రాజ్యసభ నామినేషన్ పత్రాల తిరస్కరణను సవాల్ చేసిన కాంగ్రెస్ నాయకురాలు





మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సంబంధించిన నామినేషన్ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. ఆమె నామినేషన్ పత్రాలను తిరస్కరించిన నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిని శుక్రవారం విచారించనున్నట్లు అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అతుల్ ఎస్ చందుర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని పరిశీలించింది. అయితే ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఇలాంటి పిటిషన్ విచారణకు అనుకూలమా అనే అంశంపై ధర్మాసనం ప్రశ్నలు లేవనెత్తింది.

సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌లో రిటర్నింగ్ అధికారి నిర్ణయం చట్టవిరుద్ధం, ఏకపక్షం, పక్షపాత ధోరణితో కూడుకున్నదిగా మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. నామినేషన్ పత్రాలను తిరస్కరించిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, తన అభ్యర్థిత్వాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నందున ఈ అంశాన్ని అత్యవసరంగా విచారించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

సింఘ్వీ వాదనలుమీనాక్షి నటరాజన్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్‌మను సంఘ్వీ వాదనలు వినిపించారు. రిటర్నింగ్ అధికారి తప్పుగా నామినేషన్‌ను తిరస్కరించారని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం అభ్యర్థి కనీసం రెండేళ్ల శిక్ష విధించే అవకాశం ఉన్న క్రిమినల్ కేసులను మాత్రమే అఫిడవిట్‌లో పేర్కొనాల్సి ఉంటుందని ఆయన వాదించారు. ప్రస్తుత కేసులో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని, పూర్తి స్థాయి నేర విచారణ దశకు చేరుకోలేదని తెలిపారు. అందువల్ల నామినేషన్ తిరస్కరణకు ఆధారం లేదని సింఘ్వీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

ఎన్నికల సంఘం అభ్యంతరం

రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరవింద్ శర్మ జారీ చేసిన ఉత్తర్వులో మీనాక్షి నటరాజన్ సమర్పించిన అఫిడవిట్ అసంపూర్ణంగా ఉందని పేర్కొన్నారు. నామినేషన్‌తో పాటు సమర్పించిన ఫారం-26లో ఒక కోర్టు ఫిర్యాదుకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదని పరిశీలనలో తేలినట్లు తెలిపారు. అందువల్ల నిబంధనల ప్రకారం ఆమె నామినేషన్‌ను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది డీఎస్ నాయుడు కూడా పిటిషన్ ప్రస్తావనను వ్యతిరేకించారు. పిటిషన్ ప్రతిని ఎన్నికల సంఘానికి అందించలేదని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. పూర్తి ప్రక్రియ పాటించకుండా అత్యవసర విచారణ కోరడం సరికాదని అభిప్రాయపడ్డారు.

సుప్రీంకోర్టు ప్రశ్నలు

విచారణ సందర్భంగా జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్ ఆవశ్యకత ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో సాధారణంగా ఎన్నికల ఫలితాల అనంతరం పిటిషన్ దాఖలు చేయడమే సరైన మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. దీంతో పిటిషన్ ప్రాథమిక అర్హత అంశమే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. అయితే పిటిషన్‌లో ఉన్న సాంకేతిక లోపాలను సరిదిద్దిన తర్వాత శుక్రవారం విచారణకు జాబితాలో చేర్చాలని ధర్మాసనం ఆదేశించింది.

ఎన్నికల సంఘాన్ని కలిసిన కాంగ్రెస్ నేతలు

ఈ వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల సంఘం తలుపు తట్టింది. బుధవారం పార్టీకి చెందిన పది మంది సభ్యుల ప్రతినిధి బృందం దిల్లీలో ఎన్నికల సంఘం అధికారులను కలిసి ఫిర్యాదు చేసింది. నామినేషన్ తిరస్కరణ నిర్ణయం ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనలకు విరుద్ధమని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సంఘానికి వివరించారు. అభ్యర్థిపై ఉన్న కేసు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, అలాంటి పరిస్థితిలో నామినేషన్‌ను తిరస్కరించడం అన్యాయమని వాదించారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీ వర్గాల సమాచారం ప్రకారం బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవట్ ఈ అంశంపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. తెలంగాణలో నమోదైన ఒక కేసుకు సంబంధించిన వివరాలను మీనాక్షి నటరాజన్ తన అఫిడవిట్‌లో ప్రస్తావించలేదని ఆయన ఆరోపించారు.

# బీజేపీతో డీఎంకే చేతులు కలుపుతుందా..?

## క్లారిటీ ఇచ్చిన మాజీ కేంద్ర మంత్రి!



తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన డీఎంకే ఇప్పుడు రాజకీయంగా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఎన్నికల ఫలితాల తర్వాత కూటమిలోని ప్రధాన మిత్రపక్షాలు ఒక్కొక్కటిగా దూరమవుతుండటంతో డీఎంకే భవిష్యత్ వ్యూహంపై చర్చలు జోరందుకున్నాయి. ఇదే సమయంలో డీఎంకే బీజేపీతో చేతులు కలపబోతోందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది.

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన డీఎంకే ఇప్పుడు రాజకీయంగా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఎన్నికల ఫలితాల తర్వాత కూటమిలోని ప్రధాన మిత్రపక్షాలు ఒక్కొక్కటిగా దూరమవుతుండటంతో డీఎంకే భవిష్యత్ వ్యూహంపై చర్చలు జోరందుకున్నాయి. ఇదే సమయంలో డీఎంకే బీజేపీతో చేతులు కలపబోతోందన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. అయితే ఆ ప్రచారానికి డీఎంకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ.రాజా స్పష్టమైన వివరణ ఇచ్చారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం కాంగ్రెస్ పార్టీ డీఎంకే కూటమిని వీడటం రాజకీయంగా పెద్ద చర్చకు దారితీసింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజే కాంగ్రెస్ కొత్త రాజకీయ పొత్తులు వెతుక్కుంది. వీసీకేతో కలిసి అధికార పార్టీ టీవీకేతో జతకట్టింది. కాంగ్రెస్ వైఖరిని తప్పుబడుతూ.. డీఎంకే నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. తమకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని డీఎంకే అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్, ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు.

ఈ పరిణామాల మధ్య ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశానికి డీఎంకే దూరంగా ఉండటం మరింత ఆసక్తిని రేకెత్తించింది. కాంగ్రెస్ పాల్గొంటున్న సమావేశాన్ని బహిష్కరించిన డీఎంకే, జాతీయ స్థాయిలో కొత్త రాజకీయ మార్గాన్ని అన్వేషిస్తున్నట్లు సంకేతాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో డీఎంకే బీజేపీతో పొత్తు పెట్టుకునే అవకాశముందన్న ప్రచారం సోషల్ మీడియాలో విస్తృతంగా సాగింది.అయితే ఈ వదంతులను ఎ.రాజా పూర్తిగా ఖండించారు. ఇండియా కూటమి నుంచి దూరంగా ఉన్నంత మాత్రాన బీజేపీతో చేతులు కలపబోమని స్పష్టం చేశారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు తమ పార్టీ ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదని, రాష్ట్రాల హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. దీంతో డీఎంకే-బీజేపీ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు తాత్కాలికంగా తెరపడింది.ఇక మరోవైపు డీఎంకే కూటమిలో మిగిలిన పార్టీల భవిష్యత్‌పై కూడా అనిశ్చితి నెలకొంది. సీపీఐ, సీపీఎం వంటి వామపక్ష పార్టీలు ప్రస్తుత పరిస్థితుల్లో డీఎంకేతో కలిసి కొనసాగడం కష్టమని సంకేతాలు ఇచ్చాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్ స్పందిస్తూ.. ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు మారిపోయాయని, భవిష్యత్ ఎన్నికల సమయంలోనే పొత్తులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్, వీకేసీ, ఐయూఎంఎల్ ఇప్పటికే డీఎంకే కూటమికి దూరమయ్యాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఎండీఎంకే కూడా త్వరలో కూటమి నుంచి వైదొలిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దురై వైకో సర్వసభ్య సమావేశంలో ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.మొత్తంగా చూస్తే తమిళనాడు రాజకీయాల్లో కొత్త సమీకరణాలు వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఒకప్పుడు బలమైన కూటమికి నాయకత్వం వహించిన డీఎంకే ఇప్పుడు ఒంటరి పోరాటానికి సిద్ధమవుతుందా? లేక కొత్త మిత్రులను వెతుక్కుంటుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల దిశగా డీఎంకే తీసుకునే నిర్ణయాలు తమిళనాడు రాజకీయాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

# పూరీ జగన్నాథ రథయాత్రకు వెళ్తున్నారా? భక్తులు తప్పక పాటించాల్సిన నియమాలు




ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో పాల్గొనబోతున్నారా? మహాప్రసాదాన్ని గౌరవించడం నుంచి రథపు తాడు లాగేటప్పుడు పాటించాల్సిన నియమాల వరకు, ప్రతి భక్తుడు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన ఆధ్యాత్మిక మార్గదర్శకాలు, నిషేధాలు, ఈ మహోత్సవం వెనుక ఉన్న విశిష్టమైన మహిమ గురించి తెలుసుకోండి.ఒడిశాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పూరీ శ్రీ జగన్నాథ ఆలయంలో నిర్వహించే ప్రపంచ ప్రసిద్ధ జగన్నాథ రథయాత్రకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. కోట్లాది మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఎదురుచూసే ఈ మహోత్సవం ప్రతి ఏడాది అత్యంత వైభవంగా జరుగుతుంది. సనాతన సంప్రదాయాల ప్రకారం, రథయాత్రలో పాల్గొని స్వామివారి రథపు తాడును లాగే భక్తులు అపారమైన పుణ్యఫలాలను పొందుతారని, జన్మజన్మాంతర పాపాల నుంచి విముక్తి పొంది మోక్ష మార్గాన్ని చేరుకుంటారని విశ్వసిస్తారు. అయితే, ఈ మహా ఉత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు; ఇది భక్తి, వినయం, క్రమశిక్షణ, సేవాభావానికి ప్రతీక. అందుకే రథయాత్రలో పాల్గొనే ప్రతి భక్తుడు కొన్ని ముఖ్యమైన నియమాలను తప్పనిసరిగా పాటించాలి.

**మహాప్రసాదాన్ని అత్యంత గౌరవంతో స్వీకరించాలి**

జగన్నాథ స్వామివారి ఆలయంలో సిద్ధం చేసే "మహాప్రసాదం"ను భక్తులు సాక్షాత్తు దైవ ప్రసాదంగా భావిస్తారు. ఈ ప్రసాదాన్ని లక్ష్మీదేవి అనుగ్రహంతో తయారు చేస్తారని విశ్వాసం. అందువల్ల ఎవరైనా మహాప్రసాదాన్ని అందించినప్పుడు దానిని తిరస్కరించకూడదు. ప్రసాదాన్ని నేలపై పడేయడం, తొక్కడం లేదా వృథా చేయడం మహాపాపంగా పరిగణించబడుతుంది. ప్రసాదాన్ని భక్తితో, కృతజ్ఞతాభావంతో స్వీకరించడం శ్రేయస్కరం.

**రథాన్ని లాగేటప్పుడు వినయం, సహనం అవసరం**

జగన్నాథ రథయాత్ర సమానత్వానికి ప్రతీక. స్వామి సన్నిధిలో ధనికుడు, పేదవాడు, రాజు, సామాన్యుడు అనే తేడా ఉండదు. రథపు తాడును తాకడం కూడా పుణ్యప్రదమని భక్తులు నమ్ముతారు. అయితే రథాన్ని లాగేందుకు జరిగే తోపులాటల్లో ఇతరులను నెట్టడం, గాయపరచడం, దూషించడం లేదా గొడవలకు దిగడం భక్తి భావానికి విరుద్ధం. సేవాభావంతో, సహనంతో, ఇతరులకు సహకరిస్తూ రథాన్ని లాగడం అత్యంత శ్రేష్ఠం.

**తోలు వస్తువులు, మద్యం, మాంసాహారానికి దూరంగా ఉండాలి**

రథయాత్రలో పాల్గొనేటప్పుడు శారీరక, మానసిక పవిత్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. తోలు బెల్టులు, పర్సులు, బూట్లు వంటి వస్తువులను వీలైనంత వరకు ధరించకపోవడం మంచిదిగా భావిస్తారు. అలాగే మాంసాహారం, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆధ్యాత్మిక సంప్రదాయాలు సూచిస్తున్నాయి.

**జపం, భజనలు, సేవాభావంతో యాత్రలో పాల్గొనాలి**

రథయాత్ర సందర్భంగా భక్తులు "జై జగన్నాథ్" లేదా "హరే కృష్ణ" నామస్మరణ చేస్తూ ఉండటం ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా భావిస్తారు. అలాగే వృద్ధులు, మహిళలు, చిన్నారులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్న భక్తులకు సహాయం చేయడం కూడా జగన్నాథ సేవలో భాగమే. భక్తి అంటే కేవలం దర్శనం మాత్రమే కాదు, ఇతరులకు సహాయం చేయడం కూడా అని ఈ యాత్ర సందేశం ఇస్తుంది.

**జగన్నాథ రథయాత్ర ఎందుకు నిర్వహిస్తారు?**

పురాణ గాథల ప్రకారం, సంవత్సరానికి ఒకసారి జగన్నాథ స్వామి ఆలయ గర్భగుడి నుంచి బయటకు వచ్చి భక్తులకు ప్రత్యక్ష దర్శనం ఇస్తారు. ఆలయానికి చేరుకోలేని భక్తులను స్వయంగా కలుసుకోవడానికి స్వామివారు వీధుల్లోకి వస్తారనే భావనకు రథయాత్ర ప్రతీకగా నిలుస్తుంది. ఈ సందర్భంగా స్వామివారు తన అన్న బలభద్రుడు, చెల్లెలు సుభద్రాదేవితో కలిసి గుండిచా ఆలయంకు వెళ్లి అక్కడ కొన్ని రోజులు గడుపుతారు. అనంతరం "బహుడా యాత్ర" ద్వారా తిరిగి ప్రధాన ఆలయానికి చేరుకుంటారు.

**సనాతన ధర్మ వైభవానికి ప్రతీక**

జగన్నాథ రథయాత్ర కేవలం ఒక మతపరమైన ఉత్సవం మాత్రమే కాదు. ఇది భారతీయ సంస్కృతి, సామాజిక సమానత్వం, భక్తి, సేవాభావం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన మహోత్సవం. లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఈ దివ్య యాత్రలో మీరు కూడా భాగం కాబోతున్నట్లయితే, సంప్రదాయాలను గౌరవిస్తూ, నియమాలను పాటిస్తూ, మహాప్రభు భక్తిలో లీనమై ఆధ్యాత్మిక అనుభూతిని పొందండి."జై జగన్నాథ్" నినాదాలతో మార్మోగే ఈ మహాయాత్ర భక్తుడికి కేవలం దర్శనం మాత్రమే కాదౌ దైవానుభూతిని అందించే ఒక ఆధ్యాత్మిక ప్రయాణం.

# మీనాక్షి నటరాజన్‌కు షాక్.. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఎన్నిక ఏకగ్రీవం..!



మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థులు రజనీష్ అగర్వాల్, తరుణ్ చుగ్, మహేష్ కేవత్ ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో ఎన్నిక అనివార్యం కాకుండా పోయింది. దీంతో ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేకుండానే ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా విజేతలుగా ప్రకటించబడ్డారు.మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థులు రజనీష్ అగర్వాల్, తరుణ్ చుగ్, మహేష్ కేవత్ ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో ఎన్నిక అనివార్యం కాకుండా పోయింది. దీంతో ఓటింగ్ నిర్వహించాల్సిన అవసరం లేకుండానే ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా విజేతలుగా ప్రకటించబడ్డారు.బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రజనీష్ అగర్వాల్, మధ్యప్రదేశ్ రాష్ట్ర మత్స్య సంక్షేమ బోర్డు మాజీ చైర్మన్ మహేష్ కేవత్ రాజ్యసభ అభ్యర్థులుగా ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. విజయం అనంతరం రజనీష్ అగర్వాల్, తరుణ్ చుగ్, మహేష్ కేవత్ మధ్యప్రదేశ్ అసెంబ్లీకి చేరుకుని తమ ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను స్వీకరించారు. మరోవైపు రాజస్థాన్‌లో కూడా రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ ముగియగా, బీజేపీ నుంచి సతీష్ పూనియా, అల్కా గుర్జర్, కాంగ్రెస్ నుంచి నీరజ్ డాంగీ విజయం సాధించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత వీరిని ఎన్నికైన సభ్యులుగా ప్రకటించారు.ఇదిలా ఉండగా, కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ వ్యవహారం రాజకీయంగా, న్యాయపరంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తన నామినేషన్‌ను చట్టవిరుద్ధంగా తిరస్కరించారని ఆరోపిస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం (జూన్ 12) విచారణ జరగనుంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌ల ధర్మాసనం ఈ కేసును విచారించనుంది.

మీనాక్షి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తున్నారు. కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ మధ్య ఈ పిటిషన్‌ను ఎలా స్వీకరించవచ్చని ధర్మాసనం ప్రశ్నించినప్పటికీ, న్యాయం కోసం కేసును పరిగణనలోకి తీసుకోవాలని సింఘ్వీ కోరారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం క్రిమినల్ కేసుల వివరాలను వెల్లడించలేదనే కారణంతో రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరించారని, అది సరైన నిర్ణయం కాదని ఆయన వాదిస్తున్నారు.అయితే రిటర్నింగ్ అధికారి మాత్రం మీనాక్షి సమర్పించిన అఫిడవిట్ అసంపూర్ణంగా ఉందని పేర్కొన్నారు. నామినేషన్‌తో పాటు సమర్పించిన ఫారం-26లో కోర్టు ఫిర్యాదు వివరాలు పొందుపరచలేదని తన ఉత్తర్వులో స్పష్టం చేశారు. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ బీజేపీ అభ్యర్థి మహేష్ కేవత్ కూడా రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. తెలంగాణలో నమోదైన కేసును మీనాక్షి తన అఫిడవిట్‌లో వెల్లడించలేదని ఆయన ఆరోపించారు.అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ పక్షం ఖండిస్తోంది. కనీసం రెండేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న కేసులను మాత్రమే వెల్లడించాల్సి ఉంటుందని, ఈ కేసులో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఈ వివాదానికి కీలక మలుపు తిప్పనుంది. రాజకీయ వర్గాలు కూడా ఈ కేసు ఫలితంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# యూరప్‌లో భారత్ కొత్త గేమ్ ప్లాన్.. భారత ప్రధాని మోదీ తొలిసారి స్లోవేకియా పర్యటన.. ఎందుకింత ప్రాధాన్యత..?

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 13 నుంచి 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల్లో ఐదు రోజుల పర్యటన చేపట్టనున్నారు. ఈ పర్యటనలో ఫ్రాన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తున్నప్పటికీ, స్లోవేకియా పర్యటనపై కూడా అంతర్జాతీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఎందుకంటే భారత ప్రధానమంత్రి ఒకరు స్లోవేకియాను ద్వైపాక్షికంగా సందర్శించడం ఇదే తొలిసారి. దీంతో భారత విదేశాంగ వ్యూహంలో ఈ చిన్న యూరోపియన్ దేశానికి పెరుగుతున్న ప్రాధాన్యంపై చర్చ జరుగుతోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూన్ 13 నుంచి 18 వరకు ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల్లో ఐదు రోజుల పర్యటన చేపట్టనున్నారు. ఈ పర్యటనలో ఫ్రాన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తున్నప్పటికీ, స్లోవేకియా పర్యటనపై కూడా అంతర్జాతీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఎందుకంటే భారత ప్రధానమంత్రి ఒకరు స్లోవేకియాను ద్వైపాక్షికంగా సందర్శించడం ఇదే తొలిసారి. దీంతో భారత విదేశాంగ వ్యూహంలో ఈ చిన్న యూరోపియన్ దేశానికి పెరుగుతున్న ప్రాధాన్యంపై చర్చ జరుగుతోంది.సుమారు 55 లక్షల జనాభా కలిగిన స్లోవేకియా భౌగోళికంగా చిన్న దేశమే అయినప్పటికీ, యూరప్ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానాన్ని సంపాదించుకుంది. ముఖ్యంగా ఆటోమొబైల్ తయారీలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. తలసరి కార్ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానాల్లో నిలుస్తున్న ఈ దేశంలో అనేక అంతర్జాతీయ వాహన తయారీ సంస్థలు తమ భారీ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేశాయి. దీంతో ఆటోమొబైల్, ఇంజనీరింగ్, అధునాతన తయారీ రంగాల్లో స్లోవేకియా కీలక కేంద్రంగా మారింది.భారతదేశం ప్రస్తుతం 'మేక్ ఇన్ ఇండియా', పారిశ్రామిక విస్తరణ, ప్రపంచ సరఫరా గొలుసుల్లో కీలక భాగస్వామ్యం వంటి లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో స్లోవేకియాతో భాగస్వామ్యం భారత తయారీ రంగానికి కొత్త అవకాశాలను తీసుకురాగలదని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఆటోమొబైల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, అధునాతన సాంకేతిక రంగాల్లో పెట్టుబడులు, సాంకేతిక సహకారం పెరిగే అవకాశం ఉంది.ఇటీవలి కాలంలో భారతదేశం తన యూరప్ వ్యూహాన్ని మరింత విస్తరించింది. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వంటి సంప్రదాయ భాగస్వామ్య దేశాలతో పాటు మధ్య, తూర్పు యూరప్ దేశాలతోనూ సంబంధాలను బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ వ్యూహంలో భాగంగానే స్లోవేకియాకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది.అంతేకాకుండా స్లోవేకియా యూరోపియన్ యూనియన్ (ఈయూ), నాటో (చీయూ) సభ్యదేశం కావడం కూడా భారత్‌కు వ్యూహాత్మకంగా కీలకం. ఈ దేశంతో బలమైన సంబంధాలు ఏర్పడితే యూరప్ మార్కెట్లలో భారత సంస్థలకు మరింత ప్రాముఖ్యత లభించడంతో పాటు, పెట్టుబడులు, సాంకేతికత, రక్షణ, ఆవిష్కరణ రంగాల్లో సహకారం పెరిగే అవకాశాలు ఉన్నాయి.ప్రపంచ ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో కొత్త భాగస్వామ్యాలను అన్వేషించే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ స్లోవేకియా పర్యటన కేవలం దౌత్యపరమైన కార్యక్రమం మాత్రమే కాదు, భారతదేశం రూపొందిస్తున్న విస్తృత యూరప్ వ్యూహంలో కీలక మైలురాయిగా భావిస్తున్నారు.

# చరిత్రను దాచలేకపోయిన మసి.. కొలనుపాక గోడలపై వెలుగుచూస్తున్న వేల ఏళ్ల రహస్యాలు!





తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కళా సంపదలకు నిలయంగా పేరొందిన కొలనుపాక మరోసారి వార్తల్లో నిలిచింది. శతాబ్దాలుగా మసి, సున్నం, రంగుల పొరల వెనుక మరుగున పడిపోయిన అపురూప కుడ్యచిత్రాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న శుభ్రపరిచే పనుల ఫలితంగా ఈ అరుదైన చిత్రాలు బయటపడుతుండటంతో చరిత్రకారులు, కళాభిమానులు, పురావస్తు పరిశోధకులు ఆసక్తి చూపుతున్నారు.చరిత్రను దాచలేకపోయిన మసి.. కొలనుపాక గోడలపై వెలుగుచూస్తున్న వేల ఏళ్ల రహస్యాలు!తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కళా సంపదలకు నిలయంగా పేరొందిన కొలనుపాక మరోసారి వార్తల్లో నిలిచింది. శతాబ్దాలుగా మసి, సున్నం, రంగుల పొరల వెనుక మరుగున పడిపోయిన అపురూప కుడ్యచిత్రాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న శుభ్రపరిచే పనుల ఫలితంగా ఈ అరుదైన చిత్రాలు బయటపడుతుండటంతో చరిత్రకారులు, కళాభిమానులు, పురావస్తు పరిశోధకులు ఆసక్తి చూపుతున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కొలనుపాక తెలంగాణలో అత్యంత ప్రాచీన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రాల్లో ఒకటి. శాతవాహనులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు, కాకతీయుల పాలనకు సంబంధించిన అనేక చారిత్రక ఆనవాళ్లు ఇక్కడ కనిపిస్తాయి. ముఖ్యంగా కొలనుపాకలోని పురాతన దేవాలయాలు తమ శిల్పకళతో పాటు చిత్రకళా వైభవానికీ ప్రసిద్ధి చెందాయి. ఆలయాల గోడలు, పైకప్పులు, రాతి దూలాలపై అప్పటి చిత్రకారులు పురాణ గాథలు, దేవతా రూపాలు, సామాజిక జీవనం, రాజుల వైభవాన్ని అద్భుతంగా చిత్రించారు.

అయితే కాలక్రమేణా దేవాలయాల మరమ్మతుల పేరుతో సున్నం వేయడం, రంగులు పూయడం, పొగ, మసి పేరుకుపోవడం వల్ల ఈ చిత్రాలు కనుమరుగయ్యాయి. చాలామంది వాటి ఉనికిని కూడా మరచిపోయారు. కానీ ప్రస్తుతం పురావస్తు శాఖ చేపడుతున్న శుభ్రపరిచే కార్యక్రమాల్లో ఈ చిత్రాలు మళ్లీ వెలుగులోకి వస్తుండటం విశేషం.కొలనుపాకలోని ప్రాచీన దేవాలయాల గోడలపై పేరుకుపోయిన మసి, సున్నం పొరలను జాగ్రత్తగా తొలగిస్తుండగా అసలు చిత్రాలు బయటపడుతున్నాయని పురావస్తు నిపుణులు చెబుతున్నారు. చిత్రాల్లో కనిపిస్తున్న రంగుల వినియోగం, రేఖల స్పష్టత, కళా నైపుణ్యం చూస్తే అప్పటి చిత్రకారుల ప్రతిభ ఎంత గొప్పదో అర్థమవుతోందని వారు పేర్కొంటున్నారు.పురాతన కాలంలో ప్రజల్లో అక్షరాస్యత తక్కువగా ఉండేది. అలాంటి సమయంలో పురాణాలు, ఇతిహాసాలు, ధార్మిక సందేశాలను ప్రజలకు చేరవేయడానికి ఆలయ గోడలపై చిత్రాల రూపంలో కథలను ఆవిష్కరించడం ఆనాటి సంప్రదాయం. దేవాలయాలు కేవలం పూజా స్థలాలుగానే కాకుండా జ్ఞాన కేంద్రాలుగా, కళా వేదికలుగా కూడా పనిచేశాయని చరిత్రకారులు చెబుతున్నారు. శాతవాహనుల కాలంలో ప్రారంభమైన ఈ చిత్రకళా సంప్రదాయం కాకతీయుల కాలంలో మరింత అభివృద్ధి చెంది, విజయనగర సామ్రాజ్య కాలంలో ఉజ్వల స్థాయికి చేరుకుందని వారు వివరిస్తున్నారు.ఈ చిత్రాలను తొలిసారిగా కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు సిరిపురం నరేందర్ గుర్తించారు. అనంతరం శ్రీరామోజు హరగోపాల్, ముల్లక్కల రవికుమార్, కుండె గణేశ్, మేఘరాజు తదితర పరిశోధకులు వాటిని పరిశీలించి విశ్లేషించారు. చిత్రాల్లో విశ్వబ్రహ్మ రూపంతో పాటు "శరభ", "సంగరోలు" వంటి తెలుగు లిపి పదాలు కనిపించాయని వారు తెలిపారు. ఇవి కాకతీయుల అనంతర కాలానికి చెందిన చిత్రాలై ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.మసి పొరలు తొలగిపోతే కేవలం చిత్రాలు మాత్రమే కాదు, తెలంగాణ చరిత్రలో మరుగున పడిపోయిన ఎన్నో కథలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. కొలనుపాక గోడలు నాటి సమాజం, సంస్కృతి, కళా సంపదను మళ్లీ మన ముందుకు తీసుకొస్తున్నాయి. ఈ అపురూప వారసత్వాన్ని పరిరక్షించడం, భావితరాలకు అందించడం మనందరి బాధ్యత. కొలనుపాకలో బయటపడుతున్న ఈ కుడ్యచిత్రాలు తెలంగాణ చరిత్ర వైభవానికి మరో గొప్ప సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

# పూరీ జగన్నాథ రథయాత్రకు వెళ్తున్నారా? భక్తులు తప్పక పాటించాల్సిన నియమాలు

ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో పాల్గొనబోతున్నారా? మహాప్రసాదాన్ని గౌరవించడం నుంచి రథపు తాడు లాగేటప్పుడు పాటించాల్సిన నియమాల వరకు, ప్రతి భక్తుడు తెలుసుకోవాల్సిన ముఖ్యమైన ఆధ్యాత్మిక మార్గదర్శకాలు, నిషేధాలు, ఈ మహోత్సవం వెనుక ఉన్న విశిష్టమైన మహిమ గురించి తెలుసుకోండి.ఒడిశాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పూరీ శ్రీ జగన్నాథ ఆలయంలో నిర్వహించే ప్రపంచ ప్రసిద్ధ జగన్నాథ రథయాత్రకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. కోట్లాది మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఎదురుచూసే ఈ మహోత్సవం ప్రతి ఏడాది అత్యంత వైభవంగా జరుగుతుంది. సనాతన సంప్రదాయాల ప్రకారం, రథయాత్రలో పాల్గొని స్వామివారి రథపు తాడును లాగే భక్తులు అపారమైన పుణ్యఫలాలను పొందుతారని, జన్మజన్మాంతర పాపాల నుంచి విముక్తి పొంది మోక్ష మార్గాన్ని చేరుకుంటారని విశ్వసిస్తారు. అయితే, ఈ మహా ఉత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు; ఇది భక్తి, వినయం, క్రమశిక్షణ, సేవాభావానికి ప్రతీక. అందుకే రథయాత్రలో పాల్గొనే ప్రతి భక్తుడు కొన్ని ముఖ్యమైన నియమాలను తప్పనిసరిగా పాటించాలి.

మహాప్రసాదాన్ని అత్యంత గౌరవంతో స్వీకరించాలి

జగన్నాథ స్వామివారి ఆలయంలో సిద్ధం చేసే "మహాప్రసాదం"ను భక్తులు సాక్షాత్తు దైవ ప్రసాదంగా భావిస్తారు. ఈ ప్రసాదాన్ని లక్ష్మీదేవి అనుగ్రహంతో తయారు చేస్తారని విశ్వాసం. అందువల్ల ఎవరైనా మహాప్రసాదాన్ని అందించినప్పుడు దానిని తిరస్కరించకూడదు. ప్రసాదాన్ని నేలపై పడేయడం, తొక్కడం లేదా వృథా చేయడం మహాపాపంగా పరిగణించబడుతుంది. ప్రసాదాన్ని భక్తితో, కృతజ్ఞతాభావంతో స్వీకరించడం శ్రేయస్కరం.

రథాన్ని లాగేటప్పుడు వినయం, సహనం అవసరం

జగన్నాథ రథయాత్ర సమానత్వానికి ప్రతీక. స్వామి సన్నిధిలో ధనికుడు, పేదవాడు, రాజు, సామాన్యుడు అనే తేడా ఉండదు. రథపు తాడును తాకడం కూడా పుణ్యప్రదమని భక్తులు నమ్ముతారు. అయితే రథాన్ని లాగేందుకు జరిగే తోపులాటల్లో ఇతరులను నెట్టడం, గాయపరచడం, దూషించడం లేదా గొడవలకు దిగడం భక్తి భావానికి విరుద్ధం. సేవాభావంతో, సహనంతో, ఇతరులకు సహకరిస్తూ రథాన్ని లాగడం అత్యంత శ్రేష్ఠం.

తోలు వస్తువులు, మద్యం, మాంసాహారానికి దూరంగా ఉండాలి

రథయాత్రలో పాల్గొనేటప్పుడు శారీరక, మానసిక పవిత్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. తోలు బెల్టులు, పర్సులు, బూట్లు వంటి వస్తువులను వీలైనంత వరకు ధరించకపోవడం మంచిదిగా భావిస్తారు. అలాగే మాంసాహారం, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆధ్యాత్మిక సంప్రదాయాలు సూచిస్తున్నాయి.

జపం, భజనలు, సేవాభావంతో యాత్రలో పాల్గొనాలి

రథయాత్ర సందర్భంగా భక్తులు "జై జగన్నాథ్" లేదా "హరే కృష్ణ" నామస్మరణ చేస్తూ ఉండటం ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా భావిస్తారు. అలాగే వృద్ధులు, మహిళలు, చిన్నారులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్న భక్తులకు సహాయం చేయడం కూడా జగన్నాథ సేవలో భాగమే. భక్తి అంటే కేవలం దర్శనం మాత్రమే కాదు, ఇతరులకు సహాయం చేయడం కూడా అని ఈ యాత్ర సందేశం ఇస్తుంది.

జగన్నాథ రథయాత్ర ఎందుకు నిర్వహిస్తారు?

పురాణ గాథల ప్రకారం, సంవత్సరానికి ఒకసారి జగన్నాథ స్వామి ఆలయ గర్భగుడి నుంచి బయటకు వచ్చి భక్తులకు ప్రత్యక్ష దర్శనం ఇస్తారు. ఆలయానికి చేరుకోలేని భక్తులను స్వయంగా కలుసుకోవడానికి స్వామివారు వీధుల్లోకి వస్తారనే భావనకు రథయాత్ర ప్రతీకగా నిలుస్తుంది. ఈ సందర్భంగా స్వామివారు తన అన్న బలభద్రుడు, చెల్లెలు సుభద్రాదేవితో కలిసి గుండిచా ఆలయంకు వెళ్లి అక్కడ కొన్ని రోజులు గడుపుతారు. అనంతరం "బహుడా యాత్ర" ద్వారా తిరిగి ప్రధాన ఆలయానికి చేరుకుంటారు.

సనాతన ధర్మ వైభవానికి ప్రతీక

జగన్నాథ రథయాత్ర కేవలం ఒక మతపరమైన ఉత్సవం మాత్రమే కాదు. ఇది భారతీయ సంస్కృతి, సామాజిక సమానత్వం, భక్తి, సేవాభావం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచిన మహోత్సవం. లక్షలాది మంది భక్తులు పాల్గొనే ఈ దివ్య యాత్రలో మీరు కూడా భాగం కాబోతున్నట్లయితే, సంప్రదాయాలను గౌరవిస్తూ, నియమాలను పాటిస్తూ, మహాప్రభు భక్తిలో లీనమై ఆధ్యాత్మిక అనుభూతిని పొందండి."జై జగన్నాథ్" నినాదాలతో మార్మోగే ఈ మహాయాత్ర భక్తుడికి కేవలం దర్శనం మాత్రమే కాదౌ దైవానుభూతిని అందించే ఒక ఆధ్యాత్మిక ప్రయాణం.

## ఒమన్ తీరంలో వాణిజ్య నౌకపై అమెరికా దాడి - ఏపీ వ్యక్తి మృతి

ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న నౌకపై అమెరికా చేసిన దాడిలో ముగ్గురు భారతీయులు మృతి చెందిన విషయం తెలిసిందే. వీరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నానికి చెందిన మెరైన్ ఇంజినీర్ సురేష్ పట్నాల (44) ఉన్నారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు, దిల్లీలోని ఆంధ్రా భవన్ అధికారులు ధ్రువీకరించారు.సురేష్‌కు భార్య భార్గవి, 13, 10 ఏళ్ల వయసున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. త్వరలో (జూన్ 24న) 15వ వివాహ వార్షికోత్సవం అని, అంతలోనే తన భర్త శాశ్వతంగా దూరమయ్యారని భార్గవి విలపించారు. 5 నెలలపాటు విధుల్లో ఉన్న సురేష్, త్వరలోనే ఇంటికి వచ్చేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే అనుమతి కూడా పొందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఏం జరిగిందంటే? : "నౌక జనరేటర్‌లో సమస్య తలెత్తడంతో దాన్ని తనిఖీ చేసేందుకు సురేష్ వెళ్లారు. అదే సమయంలో దాడి జరగడంతో తప్పించుకునేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు చెప్పారు. వాస్తవానికి మరో చీఫ్ ఇంజినీర్‌కు తోడుగా ఉండేదుకు పది రోజుల డ్యూటీ కోసం సురేష్ వెళ్లారు. కానీ, అక్కడి పరిస్థితుల కారణంగా విధులు నిర్వర్తించాల్సిన కాలాన్ని పొడిగించారు. ఈ దాడికి ముందు సుమారు వారం రోజులుగా నౌక ఆ ప్రాంతంలోనే ఉంది. అక్కడ ఆంక్షలు, జామర్ల కారణంగా ఆడియో, వీడియో కాల్స్ చేసుకోవడం కుదరలేదు. కేవలం టెక్స్ట్ మెసేజ్‌లు మాత్రమే పంపించుకోగలిగాం" అని భార్గవి వివరించారు.కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుంది : ఒమన్ తీరంలో బుధవారం అమెరికా జరిపిన దాడిలో గల్లంతైన ముగ్గురు భారతీయ నావికులు మరణించారని కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ నేడు (గురువారం) తెలిపారు. భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబెలో అనే వాణిజ్య ట్యాంకర్‌పై అమెరికా బుధవారం దాడి చేయడం కలకలం సృష్టించింది. దాడి జరిగిన సమయంలో నౌకలో నుంచి 21 మంది సురక్షితంగా బయటపడగా, ముగ్గురు గల్లంతయ్యారు. అయితే, ఈ దాడులపై భారత్ తీవ్రంగా తప్పుబట్టింది. వాణిజ్య నౌకలపై దాడులను ఆపాలని డిమాండ్ చేసింది.ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు కేంద్రం అండగా ఉంటుందని కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. మృతదేహాలను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. అలాగే, ఈ ఘటనను సముద్రయాన సమాజానికి తీరని లోటుగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ పోస్ట్ చేశారు.

నౌకలపై పదేపదే దాడులు : మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో, మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం స్పందించింది.

## భారత మామిడి పండ్ల దిగుమతిని నిషేధించిన నేపాల్.. ఎందుకో తెలిస్తే షాకవుతారు..!



పొరుగు జిల్లాల నుండి జనక్‌పుర్‌ధామ్‌కు 50 టన్నులకు పైగా మామిడి పండ్లు వస్తున్నప్పటికీ, వాటిని తరువాత కాఠ్మండు, దేశంలోని ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నప్పటికీ, మొత్తం డిమాండ్‌ను తీర్చడానికి కేవలం స్థానిక ఉత్పత్తి మాత్రమే సరిపోకపోవచ్చు. భారతదేశం నుండి..భారత మామిడి రైతులకు మరో ఎదురు దెబ్బ తగిలింది. నేపాల్ భారత మామిడి పండ్ల దిగుమతిని నిషేధించింది. ఈ పండ్లలో అధిక స్థాయిలో పురుగుమందులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఒక అధికారి తెలిపారు. దీనితో పాటు సరిహద్దు ప్రాంతాల్లో క్వారంటైన్ సౌకర్యాల కొరత కూడా ఒక కారణం. ఈ నిషేధం కారణంగా దేశీయ మార్కెట్లు ఇప్పుడు దేశంలో పండించిన మామిడి పండ్లతో నిండిపోయాయి. వేసవి కాలంలో మామిడి పండ్లకు డిమాండ్ అధికంగా ఉంటుంది. ఇటీవల జపాన్ కూడా భారత మామిడి పండ్లను నిషేధించింది.

మధ్యప్రదేశ్‌లోని భూ నిర్వహణ, వ్యవసాయ, సహకార మంత్రిత్వ శాఖ సమాచార అధికారి అజయ్ గ్యావాలి మాట్లాడుతూ, భారతదేశం నుండి మామిడి దిగుమతులపై నిషేధం స్థానిక రైతులకు ప్రోత్సాహాన్ని ఇచ్చిందని, ఎందుకంటే ఈ సీజన్‌లో వారు భారతీయ పండ్లతో పోటీ పడాల్సిన అవసరం లేదని అన్నారు.

భారతదేశం నుండి మామిడి పండ్లను దిగుమతి చేసుకోవడం అవసరం.

అయితే దేశవ్యాప్తంగా ఉన్న మామిడి పండ్ల డిమాండ్‌ను తీర్చడానికి దేశీయ ఉత్పత్తి సరిపోకపోవచ్చని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్‌లోని సిరహా, సప్రి, ధనుషా జిల్లాలు మామిడి పండ్లను ప్రధానంగా ఉత్పత్తి చేస్తాయి. నేపాల్‌లో మే మధ్య నుండి జూలై మధ్య వరకు మామిడి పండ్లు పండుతాయి. ఈ నిషేధం పండ్ల రసాల పరిశ్రమల వంటి కొన్ని సాధారణ స్థాయి పరిశ్రమలను కూడా ప్రభావితం చేయవచ్చని ఆయన అన్నారు. స్థానిక వ్యాపారుల ప్రకారం..నేపాల్ కూడా పరిమితంగానైనా మామిడి పండ్లను ఉత్పత్తి చేస్తుంది. అయితే, స్థానిక డిమాండ్‌ను తీర్చడానికి దేశీయ ఉత్పత్తి సరిపోవడం లేదు. మే మధ్య నుండి జూలై మధ్య వరకు ఇవి అందుబాటులో ఉంటాయి. మధేష్ ప్రావిన్స్‌లోని సిరహా, సప్తరి , ధనుషా జిల్లాలు దేశంలో ప్రధాన మామిడి ఉత్పత్తి కేంద్రాలు. భారతీయ మామిడి పండ్లపై విధించిన ఈ ఆంక్షలు దేశీయ పండ్ల రకాలకు ప్రయోజనం చేకూరుస్తుందని నేపాల్ అధికారులు అంటున్నారు. భారతదేశం ఏటా 24 మిలియన్ మెట్రిక్ టన్నుల మామిడి పండ్లను ఉత్పత్తి చేస్తుంది, ఇందులో సుమారు 32,000 మెట్రిక్ టన్నులు మాత్రమే ఎగుమతి చేస్తుండగా, మిగిలినవి దేశీయ వినియోగానికే.

ధరలు పెరగవచ్చు.

పొరుగు జిల్లాల నుండి జనక్‌పుర్‌ధామ్‌కు 50 టన్నులకు పైగా మామిడి పండ్లు వస్తున్నప్పటికీ, వాటిని తరువాత కాఠ్మండు, దేశంలోని ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నప్పటికీ, మొత్తం డిమాండ్‌ను తీర్చడానికి కేవలం స్థానిక ఉత్పత్తి మాత్రమే సరిపోకపోవచ్చు. భారతదేశం నుండి ఈ పండు దిగుమతిపై నిషేధాన్ని ఎత్తివేయకపోతే ప్రస్తుతం కాఠ్మండులో కిలోకు సుమారు 100 నుండి 150 నేపాలీ రూపాయలుగా ఉన్న మామిడి ధర రాబోయే రోజుల్లో మరింత పెరగవచ్చని వ్యాపారులు హెచ్చరించారు. భారతదేశం నుండి అరటిపండ్ల దిగుమతిపై నిషేధం విధించిన తర్వాత గత సంవత్సరం వరకు డజనుకు సుమారు 120 నుండి 150 నేపాలీ రూపాయలకు అమ్ముడయ్యే అరటిపండ్ల ధర ఇప్పుడు డజనుకు 250 నుండి 300 నేపాలీ రూపాయలకు చేరుకుందని, దీనిపై స్థానిక వినియోగదారులు ఫిర్యాదు చేశారని తెలుస్తోంది.

సోషల్ మీడియా ఎలా స్పందిస్తోంది

భారతీయ మామిడి పండ్లలో పురుగుమందుల స్థాయిలు ఉన్నాయనే ఆరోపణలపై ఖీూజూ× జవాబుదారీతనం వహించాలని పలువురు వినియోగదారులు డిమాండ్ చేయడంతో ఈ నిషేధం సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మరికొందరు ఇది భారతదేశ మామిడి ఎగుమతిదారులకు నష్టం కలిగించవచ్చని వాదించారు.

## విద్యార్థులకు బిగ్ అలర్ట్.. చదువు మధ్యలో మానేస్తే స్కాలర్‌షిప్ మొత్తం తిరిగి చెల్లించాల్సిందే!



పోస్టుమెట్రిక్ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాల విధానంలో ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. అర్హత పొందిన తర్వాత విద్యార్థులు మధ్యలో చదువు మానేస్తే చెల్లించిన ఫీజును తిరిగి వసూలు చేయనుంది. ఇకపై ఆదాయ ధ్రువీకరణ పత్రం ఒక్కసారి తీసుకుంటే కోర్సు పూర్తయ్యే వరకు చెల్లుబాటు అవుతుంది. దివ్యాంగ విద్యార్థులకు అదనంగా 10 శాతం ఉపకారవేతనం ఇవ్వనున్నారు. ఇంకా మరెన్నో మార్పులు తీసుకొచ్చారు..రాష్ట్రంలో పోస్టుమెట్రిక్ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకారవేతనాల విధానంలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. అర్హులైన విద్యార్థులకు బోధన ఫీజులు, స్కాలర్‌షిప్‌లు మంజూరు అయిన తర్వాత వారు మధ్యలో చదువును నిలిపివేస్తే, చెల్లించిన మొత్తాన్ని తిరిగి రికవరీ చేసే అధికారం సంబంధిత సంక్షేమ శాఖలకు కల్పించింది. అలాగే కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరూ పోస్టుమెట్రిక్ బోధన ఫీజులు, ఉపకారవేతనాలు పొందే అర్హత ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులు బోధన ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదా ప్రొఫెషనల్ కోర్సులకు ఇచ్చే స్టైపెండ్‌లో ఏదో ఒకదానిని మాత్రమే ఎంచుకోవాల్సి ఉంటుంది. కొత్త విధానంలో అక్రమాలకు తావు లేకుండా కొన్ని కఠిన నిబంధనలతో పాటు విద్యార్థులకు అనుకూలమైన సడలింపులు కూడా కల్పించారు. ముఖ్యమైన మార్పులు ఇవేకోర్సులో చేరినప్పుడు తీసుకున్న ఆదాయ ధ్రువీకరణ పత్రం అదే కోర్సు పూర్తయ్యే వరకు చెల్లుబాటు అవుతుంది; ప్రతి సంవత్సరం కొత్త సర్టిఫికెట్ అవసరం లేదు.అదనపు డిగ్రీ లేదా పీజీ కోర్సులకు బోధన ఫీజులు, ఉపకారవేతనాలు వర్తించవు. గతంలో తీసుకున్న ఫీజు తిరిగి చెల్లిస్తే మాత్రమే రెండో కోర్సుకు అవకాశం ఉండేది.

దివ్యాంగ విద్యార్థులకు ఉపకారవేతనాలు (ఎంటీఎఫ్) సాధారణ విద్యార్థుల కంటే 10 శాతం అధికంగా అందుతాయి.

# బంగారం ధరలు



| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |

# వ్యాపారం

## పీఎఫ్ ఖాతాదారులకు అలర్ట్.. ఈ విషయం మర్చిపోతే డబ్బులు లాస్ అవుతారు.. ఇది మర్చిపోకండి..




పీఎఫ్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. కొంతమంది తరచూ కంపెనీలు మారుతూ ఉంటారు. ఇలాంటి సమయంలో పీఎఫ్ అకౌంట్ గురించి పట్టించుకోరు. అయితే మీరు కొత్త కంపెనీలోకి మారినప్పుడు పీఎఫ్ సర్వీస్ పీరియడ్‌ను బదిలీ చేసుకోవాలి. లేకపోతే పెన్షన్ ప్రయోజనాల్లో ఇబ్బందులు ఎదురుకావొచ్చు. ఈపీఎఫ్ సౌకర్యం ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం పెన్షన్ సదుపాయం కల్పిస్తోంది. ఉద్యోగం మానేసిన రెండు నెలల తర్వాత మీరు పెన్షన్ సొమ్మును తీసుకోవచ్చు. లేదా 60 ఏళ్ల నెలనెలా పెన్షన్ పొందవచ్చు. 60 ఏళ్ల కంటే ముందే తీసుకుంటే ఒకసారి మొత్తం విత్ డ్రా చేసుకోవచ్చు. అదే 60 ఏళ్ల తర్వాత తీసుకుంటే ప్రతీ నెలా పెన్షన్ రూపంలో అందిస్తారు. ఇక 50 ఏళ్ల తర్వాత నుంచే పెన్షన్ సొమ్ము కావాలంటే కొత్త విధింపు జరుగుతుంది. అయితే కొన్ని పొరపాట్లు చేస్తే మీరు పెన్షన్ సొమ్మును కోల్పోవచ్చు. ఈ పొరపాట్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

బదిలీ చేసుకోండి..చాలామంది ఉద్యోగులు తాము పనిచేస్తున్న కంపెనీలో ఉద్యోగం మానేసిన తర్వాత తమ అకౌంట్లోని పీఎఫ్ సొమ్మును విత్ డ్రా చేసుకుంటారు. అయితే ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ గురించి పెద్దగా పట్టించుకోరు. పీఎఫ్‌తో పోలిస్తే పెన్షన్ సొమ్ము అనేది కాస్త భిన్నంగా ఉంటుంది. మీరు పీఎఫ్ ఉపసంహరించుకున్నా కూడా పెన్షన్ సర్వీస్ సీరియడ్ అనేది పాత కంపెనీ ఖాతాతో లింక్ చేయబడి ఉంటుంది. దీంతో మీరు దానిని మీరు కొత్త కంపెనీలో బదిలీ చేసుకోవాల్సి ఉంటుంది. మీరు పీఎఫ్ విత్ డ్రా చేసుకున్నాక పెన్షన్ సర్వీస్ పీరియడ్ అనేది ఆటోమేటిక్‌గా బదిలీ జరగదు. మీ సర్వీస్ హిస్టరీ పాత మెంబర్ షిప్ ఐడీకి లింక్ చేసి ఉండే పెన్షన్ లెక్కించేటప్పుడు ఆ సంవత్సరాలు పరిగణలోకి తీసుకోరు. దీంతో పెన్షన్ ప్రయోజనాలు తగ్గే అవకాశముంటుంది. మీరు మునుపటి ఉద్యోగాల సర్వీస్ రికార్డులను బదిలీ చేసుకోకపోతే పింఛన్ రికార్డులో లోపాలు ఏర్పడవచ్చు. దీని వల్ల మీ పెన్షన్ అర్హత కాలం తగ్గిపోవచ్చు. అందుకే కొత్త కంపెనీలో చేరగానే బదిలీ చేసుకోవడం అనేది చాలా ముఖ్యం.

## కేంద్రం గుడ్ న్యూస్.. వచ్చే నెలలోనే అకౌంట్లోకి రూ.2 వేలు..! అప్లై చేసుకోండిలా..



కేంద్ర ప్రభుత్వం రైతులకు త్వరలో గుడ్ న్యూస్ తెలపనుంది. పీఎం కిసాన్ నిధుల విడుదలపై క్లారిటీ ఇవ్వనుంది. ఇప్పటివరకు 22 విడదల సాయం అందించగా.. త్వరలో 23వ విడత జమ చేసేందుకు సిద్ధమవుతోంది. జులైలో తర్వాతి ఇన్‌స్టాల్‌మెంట్ పంపిణీ చేయనుందని తెలుస్తోంది.

కేంద ప్రభుత్వం పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ప్రతి నాలుగు నెలలకు రూ.2 వేల చొప్పున అందిస్తోంది. అంటే ప్రతీ ఏడాది రూ.6 వేల ఆర్థిక సాయం పంపిణీ చేస్తోంది. ఈ డబ్బును ప్రతి సంవత్సరం ఏప్రిల్-జూలై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి అనే మూడు విడతల్లో విడుదల చేస్తున్నారు. ఆర్థిక సంవత్సరం లెక్కన నిధులు జమ చేస్తున్నారు. ఈ నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లోకి రిలీజ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్వయంగా ఈ నిధులను ప్రతీ విడతలో బటన్ నొక్కి విడుదల చేస్తున్నారు. త్వరలో 23వ విడత నగదును విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో అసలు ఈ పథకానికి అర్హులు ఎవరు? ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అనే విషయాలు చూద్దాం.

పీఎం కిసాన్ పథకానికి ఎవరు అర్హులు?

-భారత పౌరుడై ఉండాలి
-సాగుకు అనుకూలమైన భూమి కలిగి ఉండాలి
-చిన్న లేదా సన్నకారు రైతు అయి ఉండాలి. అంటే ఐదు ఎకరాల్లోపు పొలం కలిగి ఉండాలి.
-నెలకు కనీసం రూ. 10 వేల పింఛను పొందే పదవీ విరమణ పొందిన వ్యక్తి అయి ఉండకూడదు
-ఆదాయపు పన్ను దాఖలు చేసి ఉండకూడదు
-సంస్థాగత భూస్వామిగా ఉండకూడదు

# క్రీడలు

## 14 టీంలు, 48 రోజులు.. వన్డే ప్రపంచకప్ 2027 డేట్స్ ఫిక్స్.. తొలి మ్యాచ్ ఎప్పుడంటే?



క్రికెట్ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐసీసీ మెన్స్ వన్డే వరల్డ్ కప్ తాత్కాలిక షెడ్యూల్ వచ్చేసింది. అక్టోబర్ 4 నుండి నవంబర్ 21 ఈ మెగా టోర్నీ జరగనున్నట్టు తెలుస్తోంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలలో ఈ మ్యాచ్‌లు జరగనున్నట్టు తెలుస్తోంది. గత నెలలో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఐసీసీ బోర్డు మీటింగ్ ఈ తేదీలపై ఏకాభిప్రాయం కుదిరిందని.. జూలైలో ఎడిన్‌బర్గ్‌లో జరగబోయే ఐసీసీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని నివేదికలు స్పష్టం చేశాయి.

ఈ నివేదిక ప్రకారం..ఈ మెగా టోర్నీలోని మెజారిటీ మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాలోనే జరగనున్నట్టు తెలుస్తోంది. ఈ టోర్నమెంట్ మొత్తంలో 54 మ్యాచ్‌ల జరగనుండగా అందులో సుమారు 41 మ్యాచ్‌లుకు దక్షిణాఫ్రికాలోని 8 స్టేడియాలు ఆతిత్యం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇక జింబాబ్వేలోని విక్టోరియా ఫాల్స్, హరారే స్పోర్ట్స్ క్లబ్, బులవాయోలోని క్వీన్స్ స్టేయాల్లో 8 నుండి 10 మ్యాచ్‌లు జరగనుండగా మిగతా మూడు మ్యాచ్‌లు నమీబియాలో జరగనున్నాయి.

అయితే ఇప్పటి వరకు టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, మహిళల టీ20 ప్రపంచ కప్‌లకు ఆతిథ్యం ఇచ్చిన సౌత్రాఫ్రికా 2003 మూడు తర్వాత తొలిసారి మెన్స్ వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను నిర్వహించబోతుంది. అయితే ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను పాత పద్దతిలోనే నిర్వహించబోతుంది. గతంలో జరిగిన రెండు ఎడిషన్లలో కేవలం 10 జట్లే పాల్గొనగా.. తాజాగా 2027లో జరగబోయే మెన్స్ వరల్డ్ కప్‌లో మళ్లీ 14 జట్ల ఫార్మాట్‌ను తీసుకురాబోతున్నారు.

అంటే మొత్తం 14 జట్లను రెండు గ్రూప్‌లుగా డివైడ్ చేసి.. ప్రతి గ్రూప్ నుండి టాప్ 3 స్థానాల్లో నిలిచిన జట్లను సూపర్ సిక్స్‌కు ఎంపిక చేస్తారు. ఇక ఐసీసీ సభ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వేలు దీనికి నేరుగా అర్హత సాధించగా, నమీబియా మాత్రం క్వాలిఫికేషన్ మ్యాచ్ ఆడిన తర్వాత సూపర్ సిక్స్‌కు రావాల్సి ఉంటుంది.

## ఆసియా గేమ్స్‌కు రంగం సిద్ధం.. ఈ ముగ్గురు పాక్ ప్లేయర్లతో టీమిండియాకు డేంజర్ బెల్స్..?




ఆసియా క్రీడల్లో పాకిస్తాన్ సీనియర్ జట్టు కాకపోయినప్పటికీ, అంతర్జాతీయ వేదికలపై తామేంటో నిరూపించుకోవాలని తహతహలాడుతున్న ఇలాంటి యువ ఆటగాళ్లతోనే ఎక్కువ ప్రమాదం పొంచి ఉంటుంది. ఈ ముగ్గురు కీలక ఆటగాళ్లపై భారత్ ప్రత్యేక వ్యూహాలతో బరిలోకి దిగితేనే మెగా టోర్నీలో విజయం నల్లేరుపై నడక అవుతుంది.ఆసియా క్రీడలు 2026 వేదికగా మరోసారి భారత్, పాకిస్తాన్ మధ్య క్రికెట్ సమరానికి తెరలేవనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీ కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సరికొత్త యువ జట్టును ప్రకటించింది. సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతినిస్తూ సాహిబ్జాదా ఫర్హాన్ సారథ్యంలో ఎంపిక చేసిన ఈ యువ జట్టులో భారత్‌కు ముప్పుగా మారే ముగ్గురు ప్రమాదకర ఆటగాళ్లు ఉన్నారు.

**పొట్టి ఫార్మాట్‌లో పరుగుల వరద పారిస్తున్న కెప్టెన్..**

భారత బౌలర్లకు మొదటి సవాల్ విసిరే ఆటగాడు పాకిస్తాన్ సరికొత్త కెప్టెన్ సాహిబ్జాదా ఫర్హాన్. ఈ ఓపెనింగ్ బ్యాటర్ ప్రస్తుత ఏడాదిలో అత్యద్భుతమైన ఫామ్‌లో కొనసాగుతున్నాడు. గత పొట్టి ప్రపంచకప్‌లో పాకిస్తాన్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచిన ఫర్హాన్‌కు, భారత జట్టుపై అద్భుతమైన రికార్డు ఉంది. భారత్‌తో జరిగిన గత నాలుగు మ్యాచ్‌లలో ఇతడు దాదాపు 39 సగటుతో 155 పరుగులు సాధించాడు. ముఖ్యంగా ఆసియా కప్ 2025లో గ్రూప్ దశ నుంచి ఫైనల్ వరకు వరుసగా 40, 58, 57 పరుగులతో భారత బౌలింగ్‌ను చీల్చిచెండాడాడు. ప్రస్తుత సంవత్సరంలో కేవలం 11 మ్యాచ్‌లలోనే దాదాపు 50 సగటుతో, 155 పైగా స్ట్రైక్ రేట్‌తో 448 పరుగులు చేసి భీకరమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే వేగంగా పరుగులు రాబట్టే ఇతడిని త్వరగా అవుట్ చేయడం భారత జట్టుకు ఎంతో కీలకం.

**మిడిల్ ఓవర్లలో తిప్పేయగల మాయాజాలం..**

పాకిస్తాన్ బౌలింగ్ విభాగంలో భారత్‌ను విపరీతంగా కలవరపెట్టే మరో పేరు సుఫియాన్ ముఖీమ్. ఈ 24 ఏళ్ల ఎడమచేతి రిస్ట్ స్పిన్నర్ తన విభిన్నమైన బౌలింగ్ శైలితో బ్యాటర్లను తికమక పెట్టడంలో దిట్ట. ఇతడి బౌలింగ్‌లో గూగ్లీలను, వైవిధ్యాలను కనిపెట్టడం ఏమాత్రం సులువు కాదు. ముఖ్యంగా ఇన్నింగ్స్ మధ్య ఓవర్లలో తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్ వంటి భారత మిడిలార్డర్ బ్యాటర్లు ఈ స్పిన్నర్ పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇటీవల ముగిసిన పాకిస్తాన్ సూపర్ లీగ్ (గ్రూా 2026) టోర్నీలో కేవలం 11 ఇన్నింగ్స్‌ల్లోనే 22 వికెట్లు పడగొట్టి ఇతడు సంచలనం సృష్టించాడు. కేవలం 7.20 ఎకానమీతో పరుగులు నియంత్రిస్తూ వికెట్లు తీయడం ఇతని ప్రత్యేకత.

**ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపు తిప్పగల ఆల్‌రౌండర్..**

కేవలం 21 ఏళ్ల వయసులోనే పాకిస్తాన్ క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు అరాఫత్ మిన్హాస్. ఎడమచేతి వాటం బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దడంతో పాటు అవసరమైనప్పుడు వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం ఇతని సొంతం. అలాగే బంతితోనూ ఎడమచేతి స్పిన్‌తో పరుగులను అడ్డుకోగలడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో కేవలం 3 ఇన్నింగ్స్‌ల్లోనే 7 వికెట్లు పడగొట్టి కంగారూలను కట్టడి చేశాడు. ఆ సిరీస్‌లోని ఒక మ్యాచ్‌లో 32 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీసి తన కెరీర్ బెస్ట్ ప్రదర్శన నమోదు చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ రాణించగల ఇతని బహుముఖ ప్రజ్ఞ భారత జట్టుకు ఖచ్చితంగా ముప్పే.

# దేశ భద్రతకు వ్యూహాత్మక సొరంగం - జోజిలా టన్నెల్ చివరి బ్లాస్ట్ విజయవంతం

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన జోజిలా టన్నెల్ నిర్మాణం చరిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. జమ్ముకశ్మీర్‌లోని భారీ సొరంగ నిర్మాణంలో తుది బ్రేక్‌థ్రూ బ్లాస్టింగ్ విజయవంతంగా పూర్తయింది. దశాబ్దాలుగా కశ్మీర్ లోయ, లద్దాఖ్ మధ్య ఏడాది పొడవునా రవాణా సౌకర్యం కల్పించాలనే కల సాకారానికి ఇది కీలక అడుగుగా నిలిచింది.లద్దాఖ్‌లోని మీనామార్గ్ ఈస్ట్ పోర్టల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రిమోట్ బటన్ నొక్కి చివరి పేల్చివేత ప్రక్రియను ప్రారంభించారు. జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. సొరంగం రెండు వైపులను కలిపే చివరి 2.5 మీటర్ల రాతి పొరను పేల్చివేయడంతో బ్రేక్‌థ్రూ విజయవంతమైంది.



ప్రజలకు అందుబాటులోకి అప్పుడే

ఈ సందర్భంగా అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రణాళికలో నిర్ణయించిన గడువు కంటే ఆరు నెలల ముందుగానే ఈ కీలక దశను పూర్తి చేశారు. నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (చీఎ×ణజూ) పర్యవేక్షణలో సాగుతున్న ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 85 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను పూర్తి చేసి 2028 ఫిబ్రవరి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

సముద్రమట్టానికి సుమారు 11,578 అడుగుల ఎత్తులో నిర్మిస్తున్న జోజిలా టన్నెల్ ప్రపంచంలోనే అత్యంత ఎత్తులో ఉన్న సింగిల్ ట్యూబ్, ద్విముఖ రహదారి సొరంగంగా గుర్తింపు పొందనుంది. మొత్తం 13.153 కిలోమీటర్ల పొడవున్న ఈ టన్నెల్ కశ్మీర్‌లోని సోన్‌మార్గ్ సమీపంలోని బాల్తాల్ ప్రాంతాన్ని, లద్దాఖ్‌లోని ద్రాస్- కార్గిల్ సమీపంలోని మీనామార్గ్‌తో అనుసంధానిస్తుంది. జోజిలా పాస్ ప్రాంతంలో ప్రతి ఏడాది శీతాకాలంలో భారీ మంచు కురవడం వల్ల రహదారి రవాణా నెలల తరబడి నిలిచిపోతుంది. దీంతో లద్దాఖ్ ప్రాంతం దేశంలోని మిగతా ప్రాంతాలతో సంబంధాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

కేవలం 15 నిమిషాల్లో

టన్నెల్ అందుబాటులోకి వస్తే ఏడాదంతా అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో రాకపోకలు సాగేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం శ్రీనగర్ నుంచి లద్దాఖ్‌కు జోజిలా మార్గంలో ప్రయాణించడానికి గంట నుంచి గంటన్నర వరకు సమయం పడుతోంది. మంచు, కొండచరియలు, ట్రాఫిక్ అంతరాయాల కారణంగా మరింత ఆలస్యం కూడా అవుతోంది. అయితే జోజిలా టన్నెల్ ప్రారంభమైతే ఈ ప్రయాణ సమయం కేవలం 15 నిమిషాలకు తగ్గిపోతుందని అధికారులు చెబుతున్నారు. ఇది ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలకు కొత్త ఊపునివ్వనుంది.

ఈ టన్నెల్ వ్యూహాత్మకంగా కూడా అత్యంత కీలకమైనది.1999 కార్గిల్ యుద్ధం సమయంలో లద్దాఖ్ ప్రాంతానికి ఏడాదంతా రహదారి అనుసంధానం అవసరం ఎంత ముఖ్యమో దేశం గుర్తించింది. టన్నెల్ పూర్తయిన తర్వాత సరిహద్దు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న సైనిక బలగాలకు అవసరమైన సామగ్రి, సిబ్బంది వేగంగా తరలించే అవకాశం ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో సైనిక అవసరాలకు ఇది కీలక మౌలిక సదుపాయంగా మారనుంది.

వింటర్ టూరిజం అభివృద్ధికి దోహదం

జియోటెక్నికల్ నిపుణుడు జనక్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ, ఇంత ఎత్తులో ఇలాంటి భారీ టన్నెల్ నిర్మాణం దేశానికి గర్వకారణమన్నారు. పర్యాటక రంగానికి ఇది పెద్ద ఊతమిస్తుందని తెలిపారు. గతంలో శీతాకాలంలో లద్దాఖ్ చేరుకోలేక పర్యాటకులు శ్రీనగర్‌లోనే చిక్కుకుపోయేవారని, ఇకపై ఏడాదంతా లద్దాఖ్‌ను సందర్శించే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా వింటర్ టూరిజం అభివృద్ధికి ఈ టన్నెల్ దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

ప్రాజెక్టు ఇంజినీర్లు తెలిపిన వివరాల ప్రకారం, టన్నెల్ నిర్మాణంలో అత్యాధునిక న్యూ ఆస్ట్రియన్ టన్నెలింగ్ మెథడ్‌ను ఉపయోగించారు. హిమాలయ ప్రాంతంలోని క్లిష్ట భౌగోళిక పరిస్థితులను అధిగమిస్తూ ఈ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. టన్నెల్‌లో గాలి ప్రసరణ, విద్యుత్ సరఫరా, అగ్నిమాపక వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలకు అనుగుణంగా ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.

రూ.6,500 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు

టన్నెల్ పైభాగం నుంచి లోపలికి మూడు నిలువు షాఫ్టులను నిర్మిస్తున్నారు. వీటి ద్వారా గాలి, వెలుతురు ప్రసరణతో పాటు ప్రమాదాలు సంభవించినప్పుడు సహాయక చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది. అప్రోచ్ రోడ్లు, వంతెనలతో కలిపి ఈ మొత్తం ప్రాజెక్టు పొడవు దాదాపు 31 కిలోమీటర్లుగా ఉంటుంది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (వీజు×ూ) ఈ భారీ ప్రాజెక్టును నిర్మిస్తోంది. సుమారు రూ.6,500 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కశ్మీర్- లద్దాఖ్ ప్రాంతాల మధ్య సామాజిక, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. దశాబ్దాల నిరీక్షణకు ముగింపు పలుకుతూ జోజిలా టన్నెల్ నిర్మాణం తుది దశకు చేరుకోవడం దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో చరిత్రాత్మక అధ్యాయంగా నిలవనుంది.

# గుడిలో ప్రసాదాన్ని ఇంటికి తీసుకెళ్లవచ్చా..? భారతదేశంలోని ఈ 5 దేవాలయాలలో మాత్రం నిషేధం!

దేవాలయ దర్శనం తర్వాత ప్రసాదాన్ని ఇంటికి తీసుకెళ్లడం సాధారణమే. కానీ భారతదేశంలోని కొన్ని ప్రసిద్ధ ఆలయాల్లో మాత్రం ప్రసాదాన్ని ఆలయ ప్రాంగణం వెలుపలికి తీసుకెళ్లడం నిషేధంగా భావిస్తారు. కామాఖ్య నుంచి మెహందీపూర్ బాలాజీ వరకు, ఈ ప్రత్యేక సంప్రదాయాల వెనుక ఉన్న ఆసక్తికరమైన కారణాలు ఏమిటో తెలుసుకోండి.

హిందూ సంప్రదాయంలో దేవాలయ దర్శనం అనంతరం ప్రసాదం స్వీకరించడం ఎంతో పవిత్రమైన ఆచారం. భక్తులు దేవుని ఆశీర్వాదంగా భావించే ఈ ప్రసాదాన్ని తమ కుటుంబ సభ్యులు, బంధువులతో పంచుకోవడం ఆనవాయితీ. అయితే, భారతదేశంలోని కొన్ని ప్రత్యేక దేవాలయాల్లో ప్రసాదాన్ని ఆలయ ప్రాంగణం వెలుపలికి తీసుకెళ్లడం అనుచితంగా లేదా నిషిద్ధంగా పరిగణిస్తారు. ఆయా ఆలయాల ప్రత్యేక సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాల కారణంగా ఈ నియమాలు ఏర్పడ్డాయి. అలాంటి ప్రసిద్ధ దేవాలయాల గురించి తెలుసుకుందాం.




1. కామాఖ్య దేవాలయం

అస్సాంలోని గౌహతిలో నీలాచల్ పర్వతంపై వెలసిన కామాఖ్య దేవాలయం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ శక్తి పీఠాలలో ఒకటి. ఈ ఆలయం తన ప్రత్యేక తాంత్రిక సంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. స్థానిక విశ్వాసాల ప్రకారం, దేవాలయంలో అందించే ప్రసాదాన్ని ఆలయ ప్రాంగణంలోనే స్వీకరించాలి. దానిని బయటకు తీసుకెళ్లడం సంప్రదాయ విరుద్ధంగా భావిస్తారు.

2. కాలభైరవ ఆలయం

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఉన్న ఈ ఆలయం శివుడి ఉగ్రరూపమైన కాలభైరవ స్వామికి అంకితం చేయబడింది. ఇక్కడ భక్తులు మద్యాన్ని నైవేద్యంగా సమర్పించడం ప్రత్యేకత. ఆలయంలో సమర్పించిన నైవేద్యాలు పూర్తిగా దేవుడికే చెందుతాయని నమ్మకం. అందువల్ల వాటిని సాధారణ ప్రసాదంలా ఇంటికి తీసుకెళ్లడం లేదా ఇతరులకు పంచడం చేయరు.

3. మెహందీపూర్ బాలాజీ ఆలయం

రాజస్థాన్‌లోని ఈ ప్రసిద్ధ హనుమాన్ ఆలయం ప్రతికూల శక్తుల నివారణకు ప్రసిద్ధి చెందింది. దేశం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఈ ఆలయంలో సమర్పించిన ప్రసాదాన్ని లేదా ఆహారాన్ని బయటకు తీసుకెళ్లకూడదనే కఠిన సంప్రదాయం ఉంది. భక్తులు అక్కడే ప్రసాదాన్ని స్వీకరించి వెళ్లడం ఆనవాయితీ.

4. కోటిలింగేశ్వర ఆలయం

లక్షలాది శివలింగాలతో ప్రసిద్ధి చెందిన కోటిలింగేశ్వర ఆలయం కర్ణాటకలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటి. ఇక్కడ చండేశ్వరునికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. శివునికి సమర్పించిన ప్రసాదంపై చండేశ్వరుని ప్రతీకాత్మక అధికారం ఉంటుందని భక్తుల నమ్మకం. అందుకే అనేక మంది భక్తులు ఆ ప్రసాదాన్ని ఇంటికి తీసుకెళ్లకుండా ఆలయ ప్రాంగణంలోనే స్వీకరిస్తారు.

5. మహూది జైన దేవాలయం

గుజరాత్‌లోని మహూది జైన దేవాలయం "సుఖ్డీ" అనే ప్రత్యేక ప్రసాదానికి ప్రసిద్ధి. ఈ ప్రసాదాన్ని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. సంప్రదాయం ప్రకారం, సుఖ్డీని దేవాలయ ప్రాంగణంలోనే తినాలి. దానిని బయటకు తీసుకెళ్లడం అశుభంగా పరిగణిస్తారు. అందువల్ల భక్తులు అక్కడే కూర్చొని ప్రసాదాన్ని పూర్తిగా స్వీకరిస్తారు.

ఎందుకు ఈ నిషేధం?

ఈ దేవాలయాల్లో ప్రసాదాన్ని బయటకు తీసుకెళ్లకూడదనే నియమం వెనుక ఆయా క్షేత్రాల ప్రత్యేక ఆధ్యాత్మిక విశ్వాసాలు, శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలు ఉన్నాయి. భక్తులు ఈ నియమాలను గౌరవించి పాటించడం ద్వారా దేవుని అనుగ్రహం మరింతగా లభిస్తుందని నమ్ముతారు. అందుకే ఈ దేవాలయాలకు వెళ్లే ముందు అక్కడి ఆచారాలు, నియమాలను తెలుసుకుని పాటించడం మంచిది.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.